Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 132 విశాఖపట్నం, 02 మార్చి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఉత్తమ వ్యక్తిత్వంతో యువతరం ఎదగాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తమ వ్యక్తిత్వంతో యువతరం ఎదగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఏయూ టిడిఆర్ హబ్, తెలుగు మల్లి(ఆస్ట్రేలియా) సంయుక్తంగా నిర్వహించిన ప్రవాస సాహిత్యం(తెలుగు, హిందీ, ఇంగ్లీషు) ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భాషల పరిరక్షణకు సదస్సులు ఉపకరిస్తాయన్నారు. ప్రతీ విద్యార్థికి తల్లిదండ్రులే నిజమైన రోల్‌మోడల్స్‌గా నిలుస్తారాన్నరు. విదేశాలలో స్థిరపడిన భారతీయులు, తెలుగు వారు రాష్ట్రానికి అంబాసిడర్లుగా నిలుస్తున్నారన్నారు.

తెలుగు, సంస్కృత అకాడమిల ఛైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ భాషను పరిరక్షించుకునే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. తెలుగు భాష అభివృద్ధికి ఏయూ అందిస్తున్న ప్రోత్సాహం అపారమన్నారు. విదేశాలలో తెలుగువారి సంఖ్య పెరుగుతోందన్నారు. అమెరికాలోని వంగూరి ఫౌండేషన్ నిర్వాహకులు వంగూరి చిట్టెన్ రాజు మాట్లాడుతూ జీతం కోసం ఆంగ్లం, జీవితం కోసం తెలుగు అవసరమన్నారు. ప్రాంతీయ భాషల్లో

(మిగతా 2లో)

## పేద వృద్ధులకు ఆసరా : జీవీఎల్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వయోశ్రీ యోజన పేద వృద్ధులకు ఆసరా జీవీఎల్ నరసింహారావు రాజ్యసభ సభ్యులు నాలుగవ రోజు ఆరిలోవ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జివిఎల్ వయోశ్రీలకు దగ్గరకు వెళ్లి ప్రతి ఒక్కరిని పేరుపేరునా వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు ప్రధాని మోడీ పథకము వృద్ధులకు ఆసరా పథకముగా నిర్వహిస్తున్నారని రని అన్నారు లబ్ధిదారులు వారి కావల్సిన ఉపకరణములను పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. కళ్ళజోళ్ళు వినికిడి యంత్రాలు మెడికల్ బెల్టులు ఊత కర్రలు సంక కర్రలు అన్నారు. ఈ అవకాశాన్ని కోరారు. నరేంద్ర మోడీ దివ్యాంగుల కోసం వయో స్త్రీల కోసం దేశాభివృద్ధి కోసం తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ

(మిగతా 2లో)

## వీఎంఆర్‌డిఏ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా

### నూతన ఛైర్మన్ చంద్రమౌళి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వీఎంఆర్‌డిఏ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తాను అని నూతన ఛైర్మన్ సనపల చంద్ర మౌళి పేర్కొన్నారు. ఆయన వి ఎం ఆర్ డి ఎ నూతన ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిరి పురం లో గల వుడా చిల్డ్రన్స్ ఏరీనా లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన కష్టానికి తగిన గుర్తింపు వచ్చింది అని సంతోషం వ్యక్తం చేశారు. తాను వార్డు స్థాయి నుంచి కష్టపడి వైసీపీలో ఈ స్థాయికి చేరుకున్నానని అన్నారు. సి ఎం జగన్ మోహన్ రెడ్డి అప్పగించిన

(మిగతా 2లో)

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. వికలాంగుల సౌకర్యార్థం ర్యాంపులు వేశామని, ఇతర వసతులు కల్పించామని, ఓటర్లకు తాగునీరు, పోలింగ్ కేంద్రంలో కాంతి బాగా ఉండేలా విద్యుత్ సంబంధిత సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని, అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని స్థాయిల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపులు జరిగిపోయాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ వివరించారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు పాల్గొన్నారు.

విశాఖపట్టణం జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్

(మిగతా 2లో)




# దశదినకర్మ

శ్రీమతే రామానుజాయ నమః

మా తల్లిగారైన

## శ్రీమతి రేజేటి శేషమణి గారు

స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ శోభకృత్ నామ సం॥ర
మాఘ శుద్ధ త్రయోదశి అనగా తేది 22-02-2024
గురువారం ఉదయం 8-47 ని॥లకు
శ్రీ వైకుంఠ అగ్రసోపాన మధిష్ఠించిరి.

తేది : 02-03-2024 శనివారం ధర్మోదకాలు
తేది : 03-03-2024 ఆదివారం షోడశం
తేది : 04-03-2024 సోమవారం సపిండీకరణం
తేది : 05-03-2024 మంగళవారం పరమ పదోత్సవము (తోళ్ళక్కము)
(దేవతారాధన, పీఠాధీషానార్వాతోత్సవము)

కశింకోటలో మా స్వగృహమునందు జరిపించబడును.



## శ్రీమతి రేజేటి శేషమణి గారు

జననం : తేది : 26-12-1953
మరణం : తేది : 22-02-2024

ఇట్లు
రేజేటి సీతారామాచార్యులు
రేజేటి గోపఅప్పలాచార్యులు
98666 69985
రేజేటి మారుతి వెంకటాచార్యులు
98495 04699

(మొదటి పేజీ తరువాయిలు)

## ఉత్తమ వ్యక్తిత్వంతో యువతరం ఎదగాలి

కోడింగ్‌కి ప్రాముఖ్యత పెరుగుతుందన్నారు.

సదస్సులో భాగంగా కె.మల్లికేశ్వర రావు రచించిన తూర్పు తీరంలో తెలుగు రేఖలు పుస్తకాన్ని వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దూరదర్శన్ విశ్రాంత ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామర్ ఓలేటి పార్వతీశం, జిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్,ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఏ.సీతారత్నం, సహ కన్వీనర్లు ఆచార్య జె.విజయభారతి, కె.రాజ మాణిక్యం తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సదస్సులో పాల్గొన్న అతిధులను సత్కరించారు.

## పేద వృద్ధులకు ఆసరా : జీవీఎల్

జోనల్ కమిషనర్ శైలజ ఏపీడి గంగాధర్ కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ బిజెపి నేతలు రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ , తిప్పనిపోయిన కోటేశ్వరరావు కొండపల్లి సతీష్‌బాబు, వడ్డీ నాగరాజు, మురళీ మోహన రాజు, మధుపాడు సన్యాసిరావు అలింకో వైద్యులు సోమనాథ్ శ్రీరామ్ సోనాలి అంకిత్ జై చంద్ర లబ్ధిదారులు పాల్గొని పేర్లను నమోదు చేసుకున్నారు లబ్ధిదారులకు నిర్వాహకులు భోజన వసతులు కల్పించారు.

## వీఎంఆర్‌డిఏ అభివృద్ధిలో నా మార్క్ చూపిస్తా

బాధ్యత సమర్ధంగా నిర్వహిస్తాను అని తెలిపారు. వైసీపీ నీ వచ్చే ఎన్నికలకు సమాయత్తం చేస్తాము అన్నారు. రాజధాని వస్తున్న నేపథ్యంలో విశాఖ అభివృద్ధి కి అవకాశం కల్పించారు అన్నారు. వీ ఎం ఆర్ డి ఎ ఆధ్వర్యంలో నాలుగు వేల ఎకరాల్లో జగన్ అన్న ఇళ్ల నిర్మాణం జరుగుతుంది, పేదలకు ఇల్లు అందేలా కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

విశాఖ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ, విఎంఆర్‌డిఎ ద్వారా విశాఖలో ఎంతో అభివృద్ధి జరుగుతోంది. సి ఎం రాజ శేఖర్ రెడ్డి హయాంలో జీవీఎంసీ ఏర్పాటు చేశారు అని గుర్తు చేశారు. చంద్ర మౌళి హయాంలో మరింత అభివృద్ధి జరుగుతుంది అన్నారు.

డిప్యూటీ మేయర్ కటుమూరీ సతీష్ మాట్లాడుతూ, వైసీపీ లో పలు పదవులు విజయవంతంగా నిర్వహించారు. వైసీపీలో సామాజిక న్యాయం పెద్ద పీట వేశారు అన్నారు.

వైసీపీ మహిళా జోనల్ ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి మాట్లాడుతూ, వైసీపీ లో కార్యకర్త లకు సముచిత స్థానం ఇస్తారు అని కొనియాడారు.

ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, మాట్లాడుతూ, విశాఖ అభివృద్ధికి చంద్ర మౌళి కృషి చేయాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళ అధ్యక్షురాలు కృపా జ్యోతి, ఎస్సీ సెల్ కార్యదర్శి బోని శివ రామ కృష్ణ, రాజ శేఖర్, కార్పొరేటర్లు వంశీ రెడ్డి, సారి పల్లి గోవింద్, అధిక సంఖ్యలో వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకు ముందు అతిథులు, వైసీపీ నేతలు కార్యకర్తలు నూతన చైర్మన్ చంద్ర మౌళి నీ శాలువాలు, పుష్ప గుచ్చాలతో ఘనంగా సత్కరించారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఫర్నీచర్, లైటింగ్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు వంటి కనీస వసతులను కల్పించామని పేర్కొన్నారు. అవసరమైన అధికారులను, సిబ్బందిని ఆయా కేంద్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని కేటాయించామని వెల్లడించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాదారులకు పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించింది



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):** నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇంటి స్థల హక్కు పత్రాలను పూర్తి స్థాయి భద్రత, సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించి, సియం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పేదల సొంత ఇంటి కల నెరవేర్చి ఇళ్లను లబ్ది దారులకు అందజేస్తుందని డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. కె.కోటపాడులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉపముఖ్యమంత్రి పాల్గొని పలువురికి ఇంటి స్థల హక్కు పత్రాలను పంపిణీ చేసారు. 435 మందికి మంజూరు అయినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ,ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

**విశాఖ సమాచారమ్**
**ప్రతులకు, ప్రకటనలకు**
**సెల్: 9393949345,**
**8247526179**

# నూతన వసతుల ప్రారంభం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా నిర్మించిన కల్పనాచావ్లా భవనం మెదటి, రెండవ అంతస్థులను విద్యార్థులతో కలసి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. దాదాపు రూ 4 కోట్ల వ్యయంతో 24 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక అధునాతన సెమినార్ హాల్, ఆరు తరగతి గదులు, 2 ల్యాబ్‌లను నిర్మించారు. తరగతి గదులు, ప్రయోగశాలలు, సెమినార్ హాల్‌లను స్వయంగా విద్యార్థులతో ప్రారంభింపచేశారు. విద్యార్థులే అతిథులుగా వారి చేతుల మీదుగా ప్రారం ఓభించడంతో విద్యార్థుల సంతో షానికి అవధులు లేవు. మహిళా ఇంజ నీరింగ్ కళాశాలకు అవసరమైన వసతు లు, మౌళిక వసతులు కల్పన చేయ డం పట్ల వీసీ ప్రసాద రెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సి పాల్ ఆచార్య ఎస్.కె భట్టి, యూనివర్సిటీ ఇంజనీర్ ఆర్.శంకర రావు, విభాగాధి పతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విమ్స్ లో స్ట్రోక్ యూనిట్ ప్రారంభం

### బ్రెయిన్ స్ట్రోక్ రోగులకు 50 వేలు విలువచేసే ఇంజక్షన్ ఉచితం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అత్యాధునిక సదుపాయాలతో విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( విమ్స్) నందు బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ ను శుక్రవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఒత్తిడి కారణంగా వచ్చే బ్రెయిన్ స్ట్రోక్ నుంచి రోగులకు వేగంగా కోలుకునేందుకు వీలుగా అత్యాధునిక సదుపాయాలు, మందులతో స్ట్రోక్ యూనిట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ రోగులకు ఈ యూనిట్ ద్వారా వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్లను, మెడిసిన్స్ అందించేందుకు న్యూరాలజీ వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే న్యూరో సర్జరీ సేవలు విజయవంతంగా రోగులకు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని గుర్తు చేశారు.

**బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ ద్వారా రూ.50 వేల విలువ చేసే ఇంజక్షన్ ఉచితం**

బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ను ప్రత్యేకంగా విమ్స్ ఆస్పత్రి నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యూనిట్ ద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ సమయంలో అత్యవసరంగా అందించే రూ.50 వేలు విలువ చేసే టేనెక్టెప్లసే ఇంజక్షన్ ను ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. స్ట్రోక్ గాని, హార్ట్ ఎటాక్ గాని వచ్చిన వారు 3 నుంచి 4 గంటల వ్యవధిలో ఈ ఇంజక్షన్ గాని రోగు కు అందిస్తే లేచి నడుచుకుంటూ తిరుగుతారన్నారు. స్ట్రోక్ వచ్చిన వారు గంటల వ్యవధిలో ఆసుపత్రి చేరుకుంటే ఉచితంగా ఇంజక్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు.

**అతి త్వరలో మరిన్ని విభాగాలు..**

అతి త్వరలో విమ్స్ ఆసుపత్రి నందు మరిన్ని విభాగాలు అందుబాటులోకి రానున్నాయని డైరెక్టర్ తెలిపారు. అడ్వాన్సుడ్ ఎక్విప్మెంట్ ద్వారా గ్యాస్ట్రోఎంటరాలజీ సంబంధించిన సేవలు, ఒబిసిటీకి సంబంధించిన సేవలు, బర్న్స్ వార్డును అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని త్వరలో వీటిని పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.

# ఏప్రిల్ 25న గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏప్రిల్ 25వ తేదీన జరిగే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు.శుక్రవారం డి.ఈ.ఓ. కార్యాలయంలో జరిగన కార్యక్రమంలో ఆమె గురుకుల విద్యాలయాల సంస్థ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకులాలలో విలవలతోకూడిన విద్య, ఉచిత వసతి, సంరక్షణ, పోటీపరీక్షలకు ప్రత్యేక శిక్షణ వుంటుందని కనుక ఉన్నత పాఠశాల విద్యకు ఎపిఆర్ ఎస్ కేట్ ఇంటర్మీడియేట్, డిగ్రీ లకు ఎపిఆర్ జెసి మరియు డిసి సెట్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. మార్చి1వ తేదీనుండి 31వ తేదీ వరకు ఆన్లైన్ http://aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పరీక్షలు అన్ని జిల్లాల ప్రధాన కేంద్రాలలో జరుగుతాయని వెల్లడించారు. ఎ.పి.ఆర్.జె.సి.(బాలురు) నర్సీపట్నం ప్రిన్సిపాల్ వి.వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సీపట్నంలో బాలుర, విజయనగరం జిల్లా తాటిపూడిలో బాలికల విద్యాలయాలు వున్నాయని చెప్పారు. బాలుర గురుకుల విద్యాలయం నర్సీపట్నంలో 5వ తరగతిలో ప్రవేశానికి 80 సీట్లు, 6,7,8 తరగతులకు ఖాళీలను బట్టిసీట్లు వుంటాయని చెప్పారు. ఎపిఆర్ఎస్ కేట్ పరీక్షలు ఉదయం, ఎపిఆర్జెసి మరియు డిసి సెట్ పరీక్షలు మధ్యాహ్నం జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాటిపూడి ప్రిన్సిపాల్ డి.ప్రమీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు

### నేటి నుంచి ద్వితీయ సంవత్సర పరీక్షలు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షల్లో భాగంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు లాంగ్వేజ్ పేపర్ వన్ పరీక్షను నిర్వహించారు. జిల్లాల పునర్విభజన తర్వాత మొట్టమొదటిసారిగా అనకాపల్లి జిల్లా కేంద్రంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షలను నిర్వహించింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ పరీక్ష మధ్యాహ్నం 12గంటల వరకు కొనసాగింది. ఉదయం నుండే విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకుని త్వరగానే పరీక్ష గదుల్లోకి వెళ్లారు. యలమంచిలి పరిధిలో 863 మంది మొదటి సంవత్సర విద్యార్థుల కోసం అధికారులు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా ప్రథమ సంవత్సర పరీక్షకు 856 మంది విద్యార్థులు హాజరుకాగా 7గురు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

<table>
<tr><th>శనివారం 02-03-2024<br>శోభకృత్ నామ సంవత్సరము<br>ఉత్తరాయణం ,శిశిర ఋతువు<br>మాఘ మాసం</th></tr>
</table>

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. సప్తమి తె. 03.34 |
| నక్షత్రం | : విశాఖ ఉ. 10.32 |
| వర్జ్యం | : ప. 02.39 ల 04.19 |

## బేన్నవోలులో ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి మొదటి వార్షికోత్సవం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం శుక్రవారం బేన్నవోలులో ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి మొదటి వార్షికోత్సవం జరిగింది. దేవాలయం చైర్మన్ మొల్లి గోవిందా ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన, సంస్కృతి కార్యక్రమంలో భాగంగా కోలాటం , వెంకటరమణమూర్తి పాట, కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

## టిడిపి పథకాల వాల్ పోస్టర్లు గ్రామాల్లో అంటించుట కార్యక్రమం




**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ మతుకుమిల్లి భరత్ అలాగే భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ లికోరాడ రాజాబాబులి ఆదేశాల మేరకు పద్మనాభం మండలం లో పద్మనాభం గ్రామంలో మరియు కృష్ణాపురం గ్రామం లో పద్మనాభం ఎంపీటీసీ లికంటుబోతు లక్ష్మి నాయుడులి అధ్వర్యంలో జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అలాగే జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అందించే పథకాల పోస్టర్లను అంటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మనాభం EX జెడ్పీటీసీ లికసిరెడ్డి దామోదరరావు టీడీపీ సీనియర్ నాయకులు సుంకర పైడినాయుడు కృష్ణాపురం ఎక్స్ ఎంపీటీసీ బొడ్డు శ్రీను గారు,ఎక్స్ సర్పంచ్ గెద్ద ప్రసాద్ , బస్వన శ్రీనువాసురవు శేరిఖండం సీనియర్ నాయకులు వాడపల్లి సురేష్ మండల ఐటిడిపి అద్యక్షులు సంగు శ్రీను గారు, బూత్ కన్వీనర్ చలపాక ఆచార్య మరియు భీమిలి నియోజకవర్గం TNSF అద్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పల్లె పలకరింపు లో ఎమ్మెల్యే అభ్యర్థి అనిత

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం పాయకరావుపేట మండలం లలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పలకరింపు లో భాగంగా గ్రామాలలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు పేద బడుగు బలహీన వర్గాలు శ్రేయస్సు మా పార్టీ కు మా నాయకులు చంద్రబాబు కు ముఖ్యం అని మన ప్రభుత్వం రాగానే మానిఫెస్టోలో చెప్పిన విదంగా అన్ని పథకాలు వందశాతం చేస్తామన్నారు ధరలు నియంత్రణ యువతకు నిరుద్యోగ సమస్యలను బాబు షూరిటీ జాబ్ గారంటీ పెండింగ్ పనులను పూర్తి చేయడం శాశ్విత రాజధాని మొదలగు పనులను పూర్తి చేస్తామని ఆమె అన్నారు ఈకార్యక్రమంలో మండలం శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కురందాసు నూకరాజు జి లక్ష్మణరావు పాయకరావుపేట మండలం శాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు పల్లా విలియం కేరిమజ్జురి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## పీలాకు అసెంబ్లీ సీట్ కేటాయించాలని సంతోషిమాత అమ్మవారికి పూజలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి అసెంబ్లీ స్థానాన్ని టీడీపీ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ కే కేటాయించాలని కోరుతూ అనకాపల్లి పట్టణం, గవరపాలెంలోనీ శ్రీ సంతోషి మాతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు. ఈ సంధర్భంగా వారు అమ్మవారికి 108 కొబ్బరి కాయలు కొట్టారు.

# న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( విమ్స్ )నందు శుక్రవారం నిర్వహించిన మెగా న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు తెలిపారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విమ్స్ ఆస్పత్రిలో నూతనంగా న్యూరాలజీ విభాగాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. బ్రెయిన్ స్ట్రోక్, తలనొప్పి, వెన్నుముక సమస్యలను నిర్ధారించే పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఎంతో ఖరీదైన CT స్కాన్ వైద్య పరీక్షలను ఉచితంగా చేయడం జరిగిందన్నారు. విమ్స్ ఆసుపత్రి నందు మందులు ద్వారా న్యూరో సమస్యలను నయం చేసే ఇద్దరు డాక్టర్లు, సర్జరీలు చేసే మరో 4 డాక్టర్లు అందుబాటులో ఉన్నారన్నారు.

ఉచితంగా 29 మందికి CT స్కాన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు సాగిన ఈ వైద్య శిబిరంలో 205 మంది రోగులు పాల్గొని తమ సమస్యలను నిర్ధారణ పరీక్షలను చేయించుకున్నారు. వీరిలో ఉచితంగా 29 మందికి CT స్కాన్, 15 మందికి రక్త పరీక్షలు చేయటం జరిగిందని డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు తెలిపారు..

విశాఖ సమాచారమ్

శనివారం 02-03-2024

# ఓటర్ల కష్టాలు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా మండువేసవిలోనే సంభవిస్తున్నాయి. వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇంటి నుండి పోలింగ్ ప్రాంతం వరకు రావడం ఒక ఎత్తైతే సదరు ప్రదేశం నుండి పోలింగ్ బూత్ వరకు నడిచివెళ్లే దూరం సుమారు పర్లాంగు పైనే ఉంటుంది. ఎన్నికల కమీషన్ ఓటర్లకు సదుపాయాలు కల్పించే విషయంలో ఎటువంటి ఆలోచన చేయని కారణంగా చాలామంది కష్టాలు పడలేక ఓట్లు వేసేందుకు ఆసక్తికనబర్చడం లేదు. ఈ కారణంగా కనీసం 20శాతం ఓటింగ్ తగ్గిపోవడమే కాకుండా ఫలితాలపై ప్రభావం కూడా చూపిస్తోంది.

వేసవిలో ఓటర్లకు వరుసలో నిలబడినప్పుడు ఎండ నుండి తగిన రక్షణ కల్పించే విషయంలో గాని వారికి మంచినీరు, నిలబడలేనివారు కూర్చునేందుకు బెంచీలు కూడా ఏర్పాటు చేయడం లేదు. నీడలేక, గాలిలేక, కూర్చునేందుకు వీలులేక, తాగేందుకు నీరులేక వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వడదెబ్బకు గురికావడం కూడా చాలాసార్లు జరిగింది. అయినప్పటికీ ఎన్నికల కమీషన్ ఈ విషయంలో ఈ నాటికి పటిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేయకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుంది.

ఎన్నికలలో హామీలు ఇవ్వడం, ప్రజల్ని నమ్మించడం, తీరా అధికారంలోకి వచ్చాక వాటికి అనేక వికృత రూపాలు కల్పించి హామీలను ఎండమావులుగా చేసి వారిని వంచించడం, నమ్ముకున్న వారిని నట్టేట్లో ముంచడం చాలా కాలంగా జరుగుతున్నప్పటికీ న్యాయ కోవిదులు ఈ విషయంలో ప్రజల పక్షాన నిలబడకపోగా ఎవరైనా అక్రోశంతో కోర్టుకు వెళితే వారికి అన్యాయమే ఎదురయ్యేలా చేస్తున్నారు. నాయకుల భావాలకు, ఆలోచనలకు పథకాలు తారుమారై అందులో భాగస్థులైన ప్రజలు పూర్తిగా అన్యాయానికి గురి అయి జీవితాలు దుర్భరంగా మారుతుంటే వారిని ఆదుకునే సంస్థలే కరువయ్యాయి. ఘనత వహించిన ప్రజాస్వామ్య భారతదేశంలో నిత్యం బలవంతుల చేతిలో అన్యాయాలకు గురి అవుతూ బలిపశువులుగా మారుతున్న ఎందరో అభాగులను చేరదీసి వారిని ఆదుకునే సంస్థలు దేశంలో అతికొద్దిగా ఉన్నాయి. అవికూడా ఎక్కువగా ఉత్తర భారతంలోనే ఉన్నాయి. దక్షిణభారతంతోనే అన్యాయానికి గురిఅయిన వారిని పట్టించు కునేటట్టు ప్రభుత్వం ఉచిత న్యాయ సౌకర్యం కల్పించినప్పటికీ వాటి వలన పెద్దగా ప్రయోజనా లు పొందలేకపోతున్నట్లు బాధితులు వాపోతున్నారు.

రకరకాల సమస్యలపై అనవసరంగా స్పందించే కొన్ని రాజకీయ పార్టీలు, కొన్నిరకాల సెక్యూలరిస్టులు, వీరి మూత్ర సేవనం చేసే మీడియా బృందాలు, వీరిని కిరాయికి వాడుకునే నేర ప్రపంచం దక్షిణ భారతదేశంలో అన్యాయాలకు వంతపాడేలా చేస్తున్నారు. ఫిర్యాదులకు కనీస పరిశీలన కూడా దక్కడం లేదు. బలవంతులకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను ఒక్కరూ పట్టించుకోవడం లేదు. అంతేకాకుండా అట్టి ఫిర్యాదులను తీసుకువెళ్లి వారికి అందిస్తున్నారు. ఈ కారణంగా ఫిర్యాదు చేయాలంటే ఎవ్వరూ ధైర్యం చేయలేకపోతున్నారు. 77 ఏళ్ల ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నా వాటి గురించి ప్రజలకు అవగాహన మాత్రం కల్పించలేకపోతున్నారు. అలాగే వివిధ చట్టాలలో మార్పులు, సవరణలు చేస్తున్నారు. వీటి గురించి కూడా ప్రజలకు అధికారికంగా ఎటువంటి వివరాలు తెలియడం లేదు. మీడియా ద్వారా వచ్చే చట్టబద్ధమైన వ్యవహారాలకు, విషయాలకు, వార్తలకు చట్టబద్ధత లేదని కోర్టులు ఏనాడో ప్రకటించాయి. ప్రభుత్వాలు తమ పథకాలను కొన్నిచోట్ల పత్రికల ద్వారా ప్రకటనల రూపంలో తెలియజేస్తున్నప్పటికీ అందులో ప్రభుత్వ పెద్దల అట్టహాసం తప్పించి పథకం వివరాలు పొందుపరచడం లేదు. ఎన్నికల కమీషన్ కూడా ప్రజలకు అనేక విషయాలు తెలియజేయాలనుకుని ఉచిత మీడియా ద్వారా ప్రయోగాలు చేస్తోంది. అధికారికంగా ప్రకటనలు విడుదల చేసేందుకు సొమ్ము వెచ్చించడం భారంగా ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

ఓటర్లకు సౌకర్యాలు కల్పించే విషయంలో ఎన్నికల కమీషన్ దృష్టిని ఆకర్షించేలా స్వచ్ఛంద సంస్థలు న్యాయ వ్యవస్థను ఆశ్రయించి ఓటర్లకు సంపూర్ణ సౌకర్యాల వ్యవస్థను ఏర్పాటు చేయించాలి. ఓటు వేసేవారికి ఉచిత రవాణా వ్యవస్థను కూడా కల్పించాలి. రోడ్డు వద్ద నుండి పోలింగ్ బూత్ వరకు విద్యుత్ ఆటోల ద్వారా ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. కూర్చునేందుకు బల్లలు, త్రాగేందుకు మంచినీరు, పంకాలు ఏర్పాటు చేయాలి. దివ్యాంగుల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

# మారుమూల ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలి



**విజయనగరం:** జిల్లాలో వివిధ టెలికాం సంస్థల ద్వారా మొబైల్ సిగ్నల్స్ అందని మారుమూల ప్రాంతాల్లో సెల్ టవర్‌లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి టెలికాం సంస్థల ప్రతినిధులను కోరారు. ప్రభుత్వ పరంగా టవర్ల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు సత్వరమే మంజూరుచేసి సహకరిస్తామన్నారు. ముఖ్యంగా ఎస్.కోట, రామభద్రపురం, గంట్యాడ తదితర మండలాల్లోని మారమూల గిరిజన ప్రాంతాలకు మొబైల్ సేవలు అందడం లేదని, యీ ప్రాంతాల్లోని మొబైల్ నెట్‌వర్క్ లేని గ్రామాలకు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని టెలికాం సంస్థలు ముందుకు వచ్చి టవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రధాన టెలికాం ఆపరేటర్లతో కలెక్టర్ శుక్రవారం తన ఛాంబరులో టెలిఫోన్ టవర్ల ఏర్పాటు, వాటికి అనుమతుల మంజూరుపై సమీక్షించారు. రామభద్రపురం మండలం ఎనుబరువు, ఎస్.కోట మండలం పల్లపు దుంగాడ, గంట్యాడ మండలం డి.కె.పర్తి తదితర ప్రాంతాల్లో టెలికాం సిగ్నల్స్ అందడం లేదని, రానున్న ఎన్నికల దృష్ట్యా యీ గ్రామాల్లో వెంటనే టవర్లు ఏర్పాటు చేయాలని కోరారు. మార్చి నెలాఖరులోగా ఎస్.కోట, గంట్యాడ, రామభద్రపురం మండలంలోని గ్రామాల్లో బి.ఎస్.ఎన్.ఎల్., రిలయన్స్ జియో సంస్థల్లో ఏ సంస్థ ద్వారా అవకాశం వుంటే వారితో ఏర్పాటు చేస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు. రామభద్రపురం మండలం రావివలస గ్రామం మైదాన ప్రాంతంలో వున్నప్పటికీ ఇక్కడ కూడా మొబైల్ సిగ్నల్స్ రావడం లేదని, అక్కడ ఏ సంస్థ ద్వారా మొబైల్ సేవలు అందించేందుకు అవకాశం వుందో పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, కలెక్టర్ కార్యాలయ ఎన్నికల విభాగం తహశీల్దార్ ప్రభాకరరావు, బి.ఎస్.ఎన్.ఎల్, జియో టెలికాం సంస్థల ప్రతినిధులు, ఫైబర్‌నెట్ ప్రతినిధి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2023' పరిశుభ్రమైన నగరాల్లో 6వ స్థానంలో బెజవాడ చెత్త రహిత నగరంగా 5-స్టార్ రేటింగ్,

**విజయవాడ, (పీఐబీ):** పరిశుభ్రత కార్యక్రమాల్లో విజయవాడ నగరం వేగంగా ఎదుగుతోంది, దేశంలోని అగ్రగామి నగరాల సరసన చోటు నిలుపుకుంది. పట్టణ పారిశుద్ధ్యంలో ప్రమాణాలను కచ్చితంగా పాటించడం, అంకితభావం, సంఘటితంగా పని చేసిన ప్రయత్నాలకు ఈ సానుకూల ఫలితం దక్కింది. 'స్వచ్ఛ సర్వేక్షణ్ 2023' పరిశు భ్రత నగరాల ర్యాంకుల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) 6వ స్థానాన్ని సాధించింది. మిలియన్ల జనాభా ఉన్న బెజవాడలో రోజుకు 520 టన్నుల (టీపీడీ) వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వీటిని నిర్వహించడానికి దాదాపు 4,000 మంది పారిశుధ్య కార్మికులు, 300 తడి వ్యర్థాల కార్మికులతో బలమైన కార్మిక బలం విజయవాడలో ఉంది. పొడి చెత్త నిర్వహణ కోసం ఒక ఎంఆర్‌ఎఫ్ కేంద్రం, 'చెత్త నుంచి విద్యుత్' ఉత్పత్తి కేంద్రం సహా అధునాతన శుద్ధి సౌకర్యాలు కార్పొరేషన్‌లో ఉన్నాయి. వీఎంసీలో ఆరు వర్మీకంపోస్ట్ కేంద్రాలు, నాలుగు విండ్రో కంపోస్ట్ ప్లాంట్లు, ఒక బయో-మెథనేషన్ ప్లాంట్ ఉన్నాయి. ప్రమాదకర , శానిటరీ వ్యర్థాల నిర్వహణ కేంద్రం కూడా బెజవాడలో ఉంది. ముఖ్యంగా, పూల వ్యర్థాలు, కొబ్బరిబోండాల వ్యర్థాలు, ఉద్యానవన వ్యర్థాలను శుద్ధి చేయడానికి కూడా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

వీఎంసీలో ఏర్పాటు చేసిన బయో-మెథనేషన్ కేంద్రంతో తక్కువ ఖర్చుతో, అత్యంత ప్రభావవంతంగా తడి వ్యర్థాలను శుద్ధి చేయవచ్చు. బయో-మెథనేషన్ కేంద్రం రోజుకు 16 టన్నుల తడి వ్యర్థాలను ప్రాసెస్ చేస్తుంది. వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి, సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో సమాచార పార్కును ఏర్పాటు చేయాలని కూడా వీఎంసీ భావించింది. ఇక్కడ, కార్పొరేషన్ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రయత్నాల వివరాలను ప్రదర్శిస్తారు.

విజయవాడలో నిర్మాణాలు, కూల్చివేతల నుంచి రోజుకు 47 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. 200-టీపీడీ సామర్థ్యం గల శుద్ధి కేంద్రానికి వాటిని పంపుతారు. ఆ వ్యర్థాలను ఇటుకలు, పేవర్ బ్లాక్‌లుగా మార్చి నివాస, వాణిజ్య ప్రాంతాల్లో ఉంచుతారు. తద్వారా ప్రజలు నడవడానికి, వీధి వ్యాపారుల కోసం వ్యవస్థీకృత ప్రాంతాలను అందిస్తారు. నగరంలో ఎప్పటి నుంచో ఉన్న వ్యర్థాల నిల్వ ప్రాంతాలను వీఎంసీ తొలగించింది. బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా 2.5 లక్షల టన్నుల చెత్తను అక్కడి నుంచి తీసేసింది. దీనివల్ల అందుబాటులోకి వచ్చిన 25 ఎకరాల భూమిలో పార్కును ఏర్పాటు చేశారు. మిగిలిన ప్రాంతంలో సమీకృత ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాన్ని స్థాపించారు, థర్మల్ ప్రాసెసింగ్ సౌకర్యం కూడా ఉంది.

విజయవాడలోని మూడు శాశ్వత ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాలను స్వయం సహాయక సంఘాల మహిళలను నిర్వహిస్తున్నాయి. సేకరించిన వ్యర్థాలను టేబుళ్లు, కుర్చీలు, హ్యాండ్‌బ్యాగ్‌లు, ఇతర వస్తువులుగా మహిళా సభ్యులు మారుస్తారు. వాటిని ప్రజలకు విక్రయిస్తారు. వ్యర్థాలు, ఉపయోగించని వస్తువులను విరాళంగా ఇచ్చేలా పౌరులను ప్రోత్సహించేందుకు 'వాల్ ఆఫ్ కైండ్‌నెస్', ప్లాస్టిక్ సేకరణ కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

విజయవాడలో రోజుకు 132 మిలియన్ లీటర్ల మురుగునీరు ఉత్పత్తి అవుతోంది. భూగర్భ మురుగునీటి పైప్‌లైన్ల ద్వారా ఆ నీటిని ఆరు మురుగునీటి శుద్ధి కర్మాగారాలు (ఎస్‌టీపీలు), సహ-శుద్ధి కర్మాగారానికి పంపుతారు. ఈ నెట్‌వర్క్ సామర్థ్యం 140 ఎంఎల్‌డీ. శుద్ధి చేసిన నీటిని వ్యవసాయ పనులు, రోడ్లను శుభ్రపరచడం, చెట్లకు నీరు పెట్టడం కోసం వినియోగిస్తారు. కాల్వలు ఎక్కువగా ఉన్న విజయవాడలో, కాలువ గట్ల నుంచి 6,000 టన్నుల వ్యర్థాలను వీఎంసీ విజయవంతంగా తొలగించింది.

యూఎల్‌బీ, పౌరుల ఉమ్మడి ప్రయత్నాలతో, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య పద్ధతులకు విజయవాడ చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది.

# 3,4,5,6 తేదీలలో పల్స్ పోలియో



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, మరియు డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి వారి సమక్షంలో పల్స్ పోలియో మీద పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 03.03.2024 న సార్వత్రిక పల్స్ పోలియో కార్యక్రమం విశాఖ జిల్లాలో జరగనుందని దీనికి పత్రికా విలేకరులందరూ తగిన ప్రచారం చేయాలని తెలియచేసారు. ఇందుకు గాను జిల్లా వ్యాప్తంగా 1002 పోలింగ్ కేంద్రాలు, 74 మొబైల్ బృందాలు ను ఏర్పాటు చేయడం జరిగింది. 0-5 సంవత్సరముల వయస్సుగల 2,08,163 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయుటకు 4,220 మంది వేక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బంది ని నియమించడం జరిగింది. జిల్లాలో అన్ని RTC బస్ స్టాండ్స్ లోను, రైల్వే స్టేషన్స్ లోను ప్రయాణికుల సౌకర్యార్థం పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

జిల్లా వ్యాప్తంగా 106 High Risk ప్రాంతాలు అనగా మురికివాడలు, సంచార జీవనం చేసేవారు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్యకారుల నివాస ప్రాంతాలు, చేరుకోవడానికి కష్టసాధ్యమయిన/ ప్రయాణ సాధనాలు లభించని ప్రాంతాలు ను గుర్తించి వాటిని సూక్ష్మ ప్రణాళిక లో చేర్చి ఆ ప్రాంతాల్లోని అర్హులైన 767 మంది చిన్నారులు కు 74 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేయుటకు అన్ని ఏర్పాట్లు చెయ్యడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా 03 మార్చ్ 2024 న నిర్దేశిత పోలియో కేంద్రాలు లోను, అదే విధముగా 04, 05 తేదీలలో జిల్లా అంతటా , మరియు 06 వ తేదీన GVMC పరిధిలోను 2004 బృందాలు గా ఏర్పడి, 6,51,702 గృహాలను దర్శించి, ఏ కారణం చేతనయినా పోలియో బూత్ లలో వాక్సిన్ తీసుకొనని చిన్నారులు ను గుర్తించి వారికి పోలియో చుక్కలు వెయ్యడం జరుగుతుంది. మన జిల్లా కొరకు 2,65,820 డోసుల పోలియో టీకాలు అందుబాటులో వున్నాయి.

ఈ పోలియో చుక్కలు 03-03-2024 న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోను, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను, అన్ని వార్డు, విలేజ సచివాలయాలలోను వెయ్యడం జరుగుతుంది. కావున అర్హులైన చిన్నారులు అందరకీ ఈ వాక్సిన్ అందేవిధం గా ఈ అవకాశాన్ని వినియోగించుకొనవాల్సినది గా చిన్నారుల తల్లిదండ్రులు ను కొరడమైంది. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగం గా వేయుచున్న ఈ చుక్కలు అదనపు మోతాదు మాత్రమే. ఒకవేళ ఇప్పటికే గతంలో పోలియో చుక్కలు తీసుకొన్నప్పటకి మరల ఈ పల్స్ పోలియో రోజున కూడా ఖచితంగా పోలియో చుక్కలు ఇప్పించవలసినది గా తల్లిదండ్రులు ను కొరడమైనది.

# నేటి నుంచి జిల్లాలో ఎం.ఎస్.ఎం.ఇ.ల నమోదు సర్వే



**విజయనగరం:** రాష్ట్రంలోని అన్ని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నమోదుకోసం మార్చి 1వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్వే చేపట్టిందని, జిల్లాలోని అన్ని ఎం.ఎస్.ఎం.ఇ.లు యీ సర్వేలో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచడం, వాటి అభివృద్ధికోసం ప్రపంచబ్యాంకు ఆర్ధిక సహకారంతో కేంద్రప్రభుత్వం చేపట్టిన ర్యాంప్ పథకంలో భాగంగా పరిశ్రమల నమోదును చేపట్టడం జరుగుతోందన్నారు. గ్రామ సచివాలయాల్లోని ఇంజనీరింగ్ సహాయకులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు ఎమినిటి సెక్రటరీలు ఆయా సంస్థలకు సర్వే నిమిత్తం వచ్చినపుడు ఆయా పరిశ్రమల యాజమాన్యాలు తగు సమాచారం ఇవ్వడం ద్వారా సర్వేకు సహకరించాలని తెలిపారు. యీ సర్వేకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

తయారీ, సేవా, వాణిజ్య రంగాల్లోని అన్ని ఎం.ఎస్.ఎం.ఇ.లను సర్వేచేసి వాటిని డిజిటల్ ప్లాట్‌ఫాం లోకి తీసుకురావడం ద్వారా ఏపి ఎం.ఎస్.ఎం.ఇ. పోర్టల్‌కు అనుసంధానించడం జరుగుతుం దన్నారు. నమోదు కాని వ్యాపారాలను ఉద్యమ్, ఉద్యమ్ ఎసిస్ట్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సంస్థలకు భవిష్యత్తులో బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాలు కల్పించడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం కోసం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పించడం కోసం యీ సమాచారాన్ని వినియోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలు, ఎస్.సి., ఎస్.టి. పారిశ్రామిక వేత్తల నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కూడా యీ డేటాను వినియోగించడం జరుగుతుందన్నారు.

ఎం.ఎస్.ఎం.ఇ.ల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి తగిన సమాచారం అందించడం ద్వారా సంస్థలు సహకరించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్, పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పాపారావు తదితరులు పాల్గొన్నారు.


# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు

**పద్మనాభం, (విశాఖ సమాచారమ్):** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు చెప్పారు. మండలంలోని మద్ది గ్రామంలో ని శుక్రవారం కళ్యాణమండపంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతో సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు పరిధి కూడా సుమారు 25 లక్షల వరకు పెంచినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి పెద్ద పీట వేసారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రత్యేకమైన వైద్యుల సమక్షంలో రోగులకు పరీక్ష చేసి మందులు ఉచితంగా అందించారు.



ఈ కార్యక్రమంలో, రేవిడి పిహెచ్చి వైద్య అధికారి స్వప్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బి. సత్యనారాయణ, ఎంపీటీసీ మాజీ సభ్యులు బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 8 ఆహారాలు



కొలెస్ట్రాల్ చాలా మందిని, ముఖ్యంగా మధ్య వయస్కులను ప్రభావితం చేసే సమస్య. కొలెస్ట్రాల్ మన కాలేయం ద్వారా ఉత్పత్తి అవుతుంది. కొలెస్ట్రాల్‌లో 2 రకాలు ఉన్నాయి, ఒకటి మంచి కొలెస్ట్రాల్ మరియు మరొకటి చెడు కొలెస్ట్రాల్ LDL.

శరీరంలో ఎల్‌డిఎల్ పెరిగితే అనారోగ్య సమస్యలు వస్తాయి. మంచి కొలెస్ట్రాల్ పెరిగితే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. కాబట్టి ఈ ఆహారాలు మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి మరియు శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి.

**వోట్స్, బార్లీ:** కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు లేదా కొలెస్ట్రాల్ సమస్యలను నివారించాలనుకునే వారు బార్లీ మరియు ఓట్స్ తీసుకుంటే రోజుకు 120 గ్రాముల నుండి 200 గ్రాములు సరిపోతుంది.

**చేపలు:** సాల్మన్, సాల్మన్, ట్యూనా, ట్యూనాలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి, ఇవి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి వారానికి 2-3 సార్లు చేపలు తినడం మంచిది.

**గింజలు:** నట్స్‌లో మోనోఅన్‌శాచురేటెడ్ మరియు పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. అలాగే వీటిని తీసుకోవడం వల్ల మీ గుండె ఆరోగ్యానికి మంచిది.

**ఆలివ్ నూనె:** ఆలివ్ ఆయిల్ చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది. కాబట్టి కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు వంట చేసేటప్పుడు ఆలివ్ ఆయిల్ వాడితే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**పండ్లు మరియు కూరగాయలు:** అన్ని రకాల పండ్లు మరియు కూరగాయలు మంచివి, మీరు మాంసం వినియోగాన్ని తగ్గించాలి. ఎక్కువ పండ్లు మరియు కూరగాయలు తినండి. రంగురంగుల పండ్లు మరియు కూరగాయలు తినండి. ఎక్కువ సీజనల్ పండ్లను తినండి. మీరు ఎంత ఎక్కువ పీచు తింటే అంత మంచిది.

**ధాన్యాలు:** మీ ఆహారంలో తృణధాన్యాలు చేర్చండి. చికపీస్, బీన్స్, పప్పులు ఎక్కువగా తినండి. పప్పులు మొలకెత్తిన తింటే ఇంకా బాగుంటుంది. రోజూ మీ ఆహారంలో 120 నుండి 200 గ్రాముల ఆహారాన్ని చేర్చండి.

**వెన్న:** బటర్‌నట్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి బటర్‌నట్ తినండి. దీనిని సలాడ్ లాగా తినవచ్చు.

**ఉప్పు తక్కువగా తినండి:** ఉప్పు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు, ఉప్పును మితంగా తీసుకోవాలి. సోడియం తక్కువగా తినడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది.

**మితంగా మద్యం సేవించండి:** పురుషులు మరియు మహిళలు మితంగా మద్యం తీసుకుంటారు. ఇది కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది మరియు ఆరోగ్యానికి మంచిది.

అధిక కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యానికి ప్రమాదం

అధిక కొలెస్ట్రాల్ గుండె ఆరోగ్యానికి మంచిది కాదు, అధిక కొలెస్ట్రాల్ గుండెపోటు మరియు స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

# ముఖంపై నల్ల మచ్చలు పోయి, ముఖం మెరిసిపోవాలంటే..!



మీ ముఖంపై నల్ల మచ్చలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? హైపర్పిగ్మెంటేషన్ అని పిలువబడే ఈ మచ్చలు తరచుగా చాలా ఎక్కువ సూర్యరశ్మి కారణంగా ఏర్పడతాయి.

అయినప్పటికీ, అవి వృద్ధాప్యం, హార్మోన్ల అసమతుల్యత, గర్భం, మొటిమలు మరియు కొన్ని మందుల వల్ల కూడా సంభవించవచ్చు. కారణంతో సంబంధం లేకుండా, మీరు వైద్యం ప్రక్రియను వేగవంతం చేయడానికి మరియు మీ చర్మం యొక్క సంతులనం మరియు ప్రకాశాన్ని మెరుగుపరచడానికి వివిధ రకాల ఇంటి నివారణలను ఉపయోగించవచ్చు.

మీరు మీ వంటగదిలో సులభంగా కనుగొనగలిగే పోషకాలు అధికంగా ఉండే పదార్థాలతో తయారైన హైపర్‌పిగ్మెంటేషన్ కోసం ఇంట్లో స్క్రబ్‌లను తయారు చేయడం ఉపయోగకరమైన సాంకేతికత.

**వోట్మీల్, పాలు మరియు తేనె స్క్రబ్:** ఒక గిన్నెలో 1 టేబుల్ స్పూన్ ఓట్ మీల్, 1 టేబుల్ స్పూన్ తేనె మరియు పాలు వేసి బాగా కలపాలి. పాలలోని లాక్టిక్ యాసిడ్ మీ ముఖంపై హైపర్పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఈ స్క్రబ్‌ను మీ ముఖం మరియు మెడపై సున్నితంగా అప్లై చేసి, మీ చేతివేళ్లతో 30 నుండి 40 సెకన్ల పాటు మసాజ్ చేయండి. 10 నిముషాలు అలాగే ఉంచి తర్వాత నీటితో శుభ్రం చేసుకోవాలి. సున్నితమైన చర్మానికి ఈ స్క్రబ్ చాలా మంచిది.

**కాఫీ స్క్రబ్:** ఒక టీస్పూన్ మెత్తగా రుబ్బిన కాఫీ తీసుకోండి. 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. కొబ్బరి నూనె చర్మానికి పోషణనిస్తుంది మరియు నల్ల మచ్చలను పోగొట్టడంలో సహాయపడుతుంది.

ఈ స్క్రబ్‌ను సున్నితంగా మసాజ్ చేయండి. 15 నిమిషాల తరువాత, నీటితో శుభ్రం చేసుకోండి. ఇది కలయిక చర్మానికి ఉత్తమంగా పనిచేస్తుంది.

**పసుపు శెనగపిండి పెరుగు స్క్రబ్:** ఒక టేబుల్ స్పూన్ పసుపు లేదా శెనగపిండి, ఉన్ని పిండి మరియు అర టీస్పూన్ పెరుగు తీసుకోండి. పసుపులో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, ఇవి హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అన్ని పదార్థాలను కలిపి కలపాలి.

ఈ స్క్రబ్‌ను 30 నుండి 40 సెకన్ల పాటు మసాజ్ చేసి, నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ టాన్ తొలగించడానికి మరియు హైపర్పిగ్మెంటేషన్‌తో పోరాడటానికి గ్రేట్ గా సహాయపడుతుంది.

**అరటి వోట్మీల్ స్క్రబ్:** పండిన అరటిపండును తీసుకుని మెత్తగా చేయాలి. అరటిపండు ఫెయిర్ స్కిన్ టోన్ సాధించడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. దీనికి, ఒక టీస్పూన్ గ్రౌండ్ వోట్స్ జోడించండి. మందపాటి పేస్ట్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖంపై 30 సెకన్ల పాటు సున్నితంగా మసాజ్ చేయండి.

15 నిమిషాలు ఆరనివ్వండి, ఆపై కడిగేయండి. ఈ స్క్రబ్ హైపర్‌పిగ్మెంటేషన్‌ను వదిలించుకోవడానికి మరియు మెరిసే చర్మాన్ని సాధించడానికి గొప్పగా పనిచేస్తుంది.

**షుగర్ మిల్క్ హనీ స్క్రబ్:** రెండు టీస్పూన్ల తేనె తీసుకోండి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇది మచ్చలు మరియు నల్ల మచ్చలను తొలగించడంలో సహాయపడుతుంది. ఒక టేబుల్ స్పూన్ పాలు మరియు 2 టేబుల్ స్పూన్ల చక్కటి గ్రాన్యులేటెడ్ చక్కెర జోడించండి.

ముఖానికి అప్లై చేసి మసాజ్ చేయాలి. దీన్ని 15 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత కడిగేయాలి. ఇది మచ్చలకు బాగా పనిచేస్తుంది.

**స్ట్రాబెర్రీ యోగర్ట్ స్క్రబ్:** అరకప్పు స్ట్రాబెర్రీలను మెత్తగా చేసి దానికి ఒక కప్పు పెరుగు కలపండి. స్ట్రాబెర్రీలలో సాలిసిలిక్ యాసిడ్ ఉంటుంది, ఇది హైపర్పిగ్మెంటేషన్ మరియు డార్క్ స్పాట్‌లను తగ్గిస్తుంది. బాగా కలుపు.

గోరువెచ్చని నీటితో కడిగే ముందు ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచండి. ఈ స్క్రబ్ బ్రేక్‌అవుట్‌లతో పోరాడుతుంది.

# మంచి నిద్ర ఎందుకు అవసరము..?



మనం ఆరోగ్యాన్ని రక్షించడానికి మంచి నిద్ర చాలా అవసరం. పెద్దలకు, సగటున ప్రతి రోజూ రాత్రి 7, 8 గంటల నిద్ర అవసరం. ఆదమరచి నిద్ర పోవడంవల్ల రోజంతా చేసిన శ్రమ, కలిగిన ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతాం. నిద్ర మెదడుకు విశ్రాంతి, రికవరీ కాలాన్ని అందిస్తుంది. ఇది బ్రెయిన్ రిపేర్, పునరుజ్జీవనాన్ని అనుమతిస్తుంది. మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకం, వివిధ అభిజ్ఞా విధులు, మొత్తం శ్రేయస్సు కోసం మంచి నాణ్యమైన నిద్రను పొందడం చాలా అవసరం.

**మెమరీ కన్సాలిడేషన్..** నిద్రలో, ముఖ్యంగా REM (రాపిడ్ ఐ మూవ్‌మెంట్) నిద్రలో, మెదడు జ్ఞాపకాలను ప్రాసెస్ చేస్తుంది, ఏకీకృతం చేస్తుంది. మనం కొత్త స్కిల్స్ నేర్చుకోవడానికి, సమాచారాన్ని స్టోర్ చేసుకోవడానికి ఇది సహాయపడుతుంది.

**అభిజ్ఞా పనితీరు మెరుగుపడుతుంది..** తగినంత నిద్ర శ్రద్ధ, ఏకాగ్రత, సమస్య-పరిష్కార నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది. ఇది మెరుగైన అభిజ్ఞా పనితీరుకు తోడ్పడుతుంది.

**భావోద్వేగ నియంత్రణ..** భావోద్వేగ నియంత్రణలో నిద్ర కీలక పాత్ర పోషిస్తుంది. ఒత్తిడి, ఆందోళన, మానసిక స్థితిని నిర్వహించడానికి మంచి నిద్ర సహాయపడుతుంది. నిద్రలేమి భావోద్వేగ ప్రతిచర్యను పెంచుతుంది.

**న్యూరోట్రాన్స్మిటర్ బ్యాలెన్స్..** మానసిక స్థితి నియంత్రణకు, మొత్తం మానసిక ఆరోగ్యానికి అవసరమైన సెరోటోనిన్, డోపమైన్, నోర్పైన్‌ఫ్రైన్ వంటి మెదడులోని న్యూరోట్రాన్స్‌మిటర్‌ల సమతుల్యతను కాపాడుకోవడానికి నిద్ర చాలా కీలకం.

**మెదడును డిటాక్స్ చేస్తుంది..** నిద్రలో, గ్లింఫాటిక్ వ్యవస్థ మరింత చురుకుగా మారుతుంది. రోజంతా మెదడులో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలు, టాక్సిన్‌లను తొలగిస్తుంది.

**సినాప్టిక్ ప్లాస్టిసిటీ..** స్లీప్ సినాప్టిక్ ప్లాస్టిసిటీకి మద్దతు ఇస్తుంది, ఇది కొత్త న్యూరల్ కనెక్షన్‌ల ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న వాటిని స్వీకరించడానికి అవసరం. సినాప్టిక్ ప్లాస్టిసిటీ.. కొత్తవాటిని నేర్చుకోవడానికి, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి తోడ్పడుతుంది.

**హార్మోన్ల నియంత్రణ..** గ్రోత్ హార్మోన్, కార్టిసాల్, మెలటోనిన్ వంటి హార్మన్ల విడుదలను నిద్ర ప్రభావితం చేస్తుంది. ఇవి పెరుగదల, ఒత్తిడి ప్రతిస్పందన, నిద్ర మేల్కొనే చక్రం సహా వివిధ శారీరక విధులలో కీలక పాత్ర పోషిస్తాయి.

**రోగనిరోధక పనితీరు..** తగినంత నిద్ర ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. శరీరాన్ని అనారోగ్యాలు, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. నిద్రలేమి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది.

**న్యూరోజెనిసిస్..** మెదడులోని కొన్ని ప్రాంతాలలో కొత్త న్యూరాన్‌ల ఏర్పాటును ప్రోత్సహించడంలో నిద్ర ఒక పాత్ర పోషిస్తుందని, మెదడు ప్లాస్టిసిటీకి దోహదపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**నరాల సంబంధిత రుగ్మతల ప్రమాదం తగ్గింది..** దీర్ఘకాలిక నిద్ర లేమి వల్ల అల్జీమర్స్ వ్యాధి, పార్కిన్సన్స్ వంటి న్యూరోడెజెనరేటివ్ డిజార్డర్స్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మంచి నిద్ర ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

# శనగల్ని మొలకల్లా చేసి తింటే ఈ లాభాలన్నీ పక్కా



మొలకలు ఆరోగ్యానికి చాలా మంచివి. ఇందులో శనగల్ని మొలకల్లా చేసి తింటే మరీ మంచివి వీటిలో మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ ఎ, బి6, జింక్, మాంగనీస్ వంటి ముఖ్యమైన విటమిన్స్, మినరల్స్ ఉంటాయి.

**షుగర్ ఉన్నవారికి..**

షుగర్ ఉన్నవారికి ఇది అద్భుతమైన ఫుడ్. శనగ మొలకలు ఆరోగ్యానికి మంచవి. వీటిని అలానే తినడం మంచిది. ఇందులో ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇందులోని ఫైబర్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి..**

చర్మ ఆరోగ్యానికి కూడా శనగలు చాలా మంచివి. ఇందులోని మాంగనీస్ వృద్ధాప్య సమస్యల్ని దూరం చేస్తాయి. ముడతలు కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. దీని వల్ల యాంటీ ఏజింగ్‌లో హెల్ప్ చేస్తాయి.

**ఇమ్యూనిటీ..**

ఇమ్యూనిటీ పెంచడంలో ఈ శనగలు ముందుంటాయి. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్ పెద్దప్రేగు, రొమ్ము, ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయని పరిశోధనలు చెబుతున్నాయి.

**ఎలా తీసుకోవచ్చు..**

వీటిని సలాడ్‌లా చేసి తినొచ్చు. లేదంటే వీటితోనే కూరలు వండుకోవడం, రైస్ ప్రిపేర్ చేసి తినొచ్చు. ఎలా తిన్నా ఇవి రుచిగా ఉండడమే కాకుండా ఆరోగ్యానికి కూడా చాలా మంచివి.

# ఈ చిట్కాలు పాటిస్తే మైగ్రేన్ తలనొప్పి ఇట్టే మాయం..



తలనొప్పి అనేది సర్వ సాధారణమే. కానీ మైగ్రేన్ తలనొప్పి అనేది దీర్ఘకాల సమస్య. ఇది తరచూ ఇబ్బంది పెడుతుండడంతో మన మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రోజురోజుకూ మైగ్రేన్ బాధితులు పెరుగుతున్నారు. దీనికి మారుతున్న జీవనకాలమే కారణం. ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదు. ఇక ఆహార నియమాలు పాటించడం లేదు. దీనివలన మైగ్రేన్ తలనొప్పి ఎదురవుతోంది.

ఈ మైగ్రేన్ తలనొప్పి అనేది మందులతో నయం అవుతుంది. కానీ మన జీవనశైలి మారితే మందులతో పని లేకుండా మైగ్రేన్ సమస్యను అధిగమించవచ్చు. దీనికి వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. వాటిలో ముఖ్యమైనవి వ్యక్తిగత అలవాట్లు, ఆహారపు నియమాలే ఉన్నాయి.

**హాయిగా నిద్ర**

మైగ్రేన్ తలనొప్పి తగ్గడానికి నిద్ర మంచి సాధనం. ఆరోగ్యకరమైన నిద్ర అలవాట్లను కలిగి ఉండాలి. తలనొప్పికి కంటికి అనుబంధం ఉంటుంది. అందుకే తలనొప్పి వస్తే కళ్లద్దాలు ఇస్తారు. కంటి నిండా నిద్రపోతే మైగ్రేన్ సమస్య దాదాపు తగ్గిపోతుంది.

చల్లదనం తలనొప్పికి కారణమవుతుంది. వీలైనంత మేరకు శీతల పానీయాలు తాగడం విరమించుకోవాలి. దాహం, గ్యాస్ కారణాలతో శీతల పానీయాలు తీసుకుంటారు. ఏ కారణంతో వాటిని తీసుకున్నా ఆరోగ్యానికి చేటే. ఇక మైగ్రేన్ ఉంటే తప్పనిసరిగా కూల్ డ్రింక్స్ మానేయాలి.

# క్యారెట్‌తో కూడా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా..?

ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూరగాయలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అంతేకాదు క్యారెట్, బీట్‌రూట్‌లు అందించే పోషకాలు అత్యధికం. అందుకే ప్రతి రోజూ వీటిని మన ఆహారంలో తప్పక చేర్చుకోవాలని నిపుణులు చెబుతుంటారు. క్యారెట్, బీట్‌రూట్ నేరుగా తినడానికి ఇష్టపడని వారు కూడా పోషక ప్రయోజనాలను పొందడానికి వాటిని జ్యూస్ చేసుకుని తాగుతుంటారు. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన వివిధ పోషకాలు, విటమిన్లు, ఖనిజాలను అందిస్తుంది. క్యారెట్ జ్యూస్ చేసేటప్పుడు క్యారెట్ మాత్రమే కాకుండా మరికొన్ని పదార్థాలను కూడా చేర్చుకోవటం వల్ల క్యారెట్ పోషక విలువలు పెరుగుతాయి. అందుకే వైద్యులు, పోషకాహార నిపుణులు కూడా క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్‌లను తాగమని సిఫార్సు చేస్తున్నారు.

ఖాళీ కడుపుతో క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల చాలా పోషకాలు సులభంగా గ్రహించబడతాయి. క్యారెట్ జ్యూస్ శరీరానికి అవసరమైన వివిధ రకాల పోషకాలను అందిస్తుంది. క్రియేటివ్ హెల్త్ బూస్టర్ అయిన క్యారెట్ జ్యూస్‌ని అతిగా తాగటం కూడా కొన్ని అనర్థాలకు దారి తీస్తుందని మీకు తెలుసా..? అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిన క్యారెట్ జ్యూస్ శరీరానికి మేలు చేస్తుంది.



కానీ, అదే క్యారెట్ జ్యూస్‌తో కలిగి అనారోగ్య సమస్యలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

ఇంట్లో తయారుచేసిన క్యారెట్ జ్యూస్ ఆరోగ్యకరమైనది. కానీ స్టోర్‌లో విక్రయించే ప్రాసెస్ చేసిన క్యారెట్ జ్యూస్‌లు శరీరానికి మంచి కంటే ఎక్కువ హాని చేస్తాయి. క్యారెట్ జ్యూస్‌ని ప్రాసెస్ చేయడానికి కొన్ని రసాయనాలు వాడుతుంటారు. అలాంటివి ఆరోగ్యకరమైన జ్యూస్ ప్రయోజనాన్ని దెబ్బతీస్తాయి. ఎక్కువ సెన్సిటివ్‌గా ఉండేవారిలో స్కిన్ రాషెస్, డయేరియా, అనాఫిలాక్టిక్ రియాక్షన్, హెచ్‌ఐవిస్, మరియు వాపులు వంటి అలర్జీ రియాక్షన్ ఉన్నవారికి క్యారెట్ అలర్జీని కలిగిస్తుంది. క్యారెట్ లో ఉండే అలర్జెన్స్ వల్ల సెన్సిటివ్ వ్యక్తుల్లో త్వరగా అలర్జీని కలిగిస్తుంది.

క్యారెట్ రుచి వాతావరణంతో మారుతుంది. క్యారెట్ జ్యూస్‌లో రుచిలో పెద్ద గొప్ప లేకపోయినప్పటికీ దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం మనం ఇంట్లో తయారుచేసిన క్యారెట్ జ్యూస్ తాగుతాము. కానీ, జ్యూస్ సెంటర్లలో విక్రయించే వారి వద్ద రుచి ప్రధాన అంశం కాబట్టి, కృత్రిమ రుచులను యాడ్ చేస్తుంటారు. ఇది క్యారెట్ జ్యూస్ ప్రయోజనాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు.. అన్‌పాశ్చరైజ్డ్ జ్యూస్‌లలో చిన్నపిల్లలకు, గర్భిణీలకు లేదా రోగనిరోధక శక్తి లేనివారికి హాని కలిగించే బ్యాక్టీరియా ఉండవచ్చు.

కొంత మంది తప్పనిసరిగా ప్రతి రోజూ క్యారెట్ తినడం అలవాటు చేసుకున్న వారిలో ఇరిటేషన్, నిద్రలేమి, నెర్వెస్ నెస్ మరియు వాటర్ బ్రాష్ వంటి నెగటివ్ ఎఫెక్ట్స్‌ను ఎదుర్కుంటారు. క్యారెట్స్ ఎక్కువగా తినడం వల్ల క్యారెట్ లోని బీటా కెరోటిన్, కెరోటినాయిడ్స్ వల్ల చర్మ రంగులో మార్పు వస్తుంది. ఎల్లో కలర్ నుండి ఆరెంజ్ కలర్ లోకి మారుతుంది. అరచేతులు, ముఖం, చేతులు, పాదాల రంగులో మార్పు కనిపిస్తుంది.

క్యారెట్‌లో కొన్ని సహజ చక్కెరలు ఉంటాయి. స్వచ్ఛమైన క్యారెట్ రసంలో చక్కెర తక్కువగా ఉంటుంది. కానీ ప్రాసెస్ చేసిన రసాలలో తరచుగా సువాసన కోసం జోడించిన చక్కెరలు ఉంటాయి. దీనివల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్యలు తలెత్తుతాయి. అలాగే, చిన్న పిల్లలకు క్యారెట్ ఎక్కువగా పెట్టడం సురక్షితం కాదు, అందువల్ల చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే పిల్లలకు అందివ్వాలి.

జ్యూస్ చేసేటప్పుడు ఇందులో అత్యంత పోషకమైన ఫైబర్ మొత్తాన్ని కోల్పోతాము. అందువల్ల, క్యారెట్లను జ్యూస్ చేసుకుని తాగడం, తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఒకేలా ఉండవు. అందుకే క్యారెట్ జ్యూస్ తాగే బదులు క్యారెట్ ను సలాడ్ గా లేదా పచ్చిగానే తీసుకోవడం మంచిది.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## 3 న జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో



**విజయనగరం:** ఈ నెల 3వ తేదీన జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు చెప్పారు. తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని ఆయన కోరారు. పోలియో వ్యాధిని రూపుమాపేందుకు పోలియో చుక్కలు వేయించడమే ఏకైక మార్గమని ఆయన స్పష్టం చేశారు.

జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు సుమారు 1,98,478 మంది ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా పోలియో చుక్కలను వేయడానికి 1,182 బూత్‌లను ఏర్పాటు చేస్తున్నామని డిఎంఅండ్‌హెచ్ఓ తెలిపారు. సుమారు 5వేల మంది ఈ కార్యక్రమంలో విధులను నిర్వహించడానికి సిద్ధమయ్యారని, 2,450 బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని 192 మంది సూపర్‌వైజర్లు, 66 మొబైల్ బృందాలు, 20 ట్రాన్సిట్ బృందాలు పర్యవేక్షించనున్నారని తెలిపారు. జిల్లాలో 56 కోల్డ్ చైన్ పాయింట్లను ఏర్పాటు చేశామని, 3,12,000 డోసులను సిద్ధం చేశామని చెప్పారు. జిల్లాలో 1999లో చివరిసారిగా రెండు పోలియో కేసులు నమోదయ్యాయని, అప్పటినుంచి నేటివరకు ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడానికి కారణం, పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించి ప్రజలు సహకరించడమే కారణమని ఆయన పేర్కొన్నారు. వలస జనాభా, సంచార జాతులు, మురికివాడలు, ఇటుక బట్టీలు, ఇతర మారుమూల ప్రాంతాలపైనా దృష్టిపెట్టి, అక్కడి పిల్లలకు కూడా పోలియో చుక్కలను వేయించడానికి చర్యలను తీసుకున్నామని తెలిపారు.

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి కార్యాలయం నుంచి పల్స్ పోలియోపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ రాణి, జిల్లా టీకాధికారి డాక్టర్ అచ్చుతకుమారి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం ప్రారంభించిన కొణతాల అభిమానులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం జనసేన పార్టీల అనకాపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు అనుకూలంగా ఆయన అభిమానులు ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ప్రారంభించారు. విజయరామరాజుపేట విజయ గణపతి, మరిడిమాంబ అమ్మవారు లను దర్శించుకుని పూజలు నిర్వహించి ఈ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.జనసేన నాయకులు కొణతాల విజయాన్ని కోరుతూ ఆళ్ల రామచంద్రరావు తదితరుల ఆధ్వర్యంలో కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికలలో జనసేన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రావటమే లక్ష్యంగా జరిగిన ఈ ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది.. జై జనసేన జై తెలుగుదేశం అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు జనసేన కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ ధర్నా



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చింతపల్లి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేపూరి శశి కుమార్ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని, ఉపాధ్యాయుల ఐఆర్ 30% ను వెంటనే ప్రకటించాలని, ఓపిఎస్ పునరుద్ధరించాలని, పెండింగ్ బకాయిలు అందించాలని, 117 జీవోను రద్దుచేసి, పెండింగ్ డి ఏ లు ప్రకటించాలని, పాత విధానంలో అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ కొనసాగించాలని, అదేవిధంగా ఉపాధ్యాయులపై మోపిన అక్రమ కేసులు ఉప సంహరించుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి బౌడు గంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, మండల అధ్యక్షులు కాకర చందర్రావు ప్రధాన కార్యదర్శులు మహేష్, కుడుముల వెంకటరమణ, గేమ్మెలి మోహన్రావు, అచ్చి బాబు, కామేష్, చింతపల్లి, జికే వీధి కొయ్యూరు మండలాల ఏపిటిఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "నైటింగేల్ అఫ్ ఇండియా" సరోజినీ నాయుడు వర్ధంతి. (మార్చి 2)



భారత నైటింగేల్ గా పేరొందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధురాలు సరోజిని నాయుడు 1878 ఫిబ్రవరి 13 న హైదరాబాద్ లో జన్మించారు. మెట్రిక్యులేషన్ లో ప్రెసిడెన్సీ కి ప్రధమురాలిగ వచ్చి ఉన్నత విద్యకోసం 1895 లో ఇంగ్లాండ్ వెళ్లారు. అక్కడ ఆరోగ్యం చెడి కొన్నాళ్ళు విదేశాల్లో గడిపి తిరిగి వచ్చారు. 1898లో గోవింద రాజులు నాయుడుని కులాంతర ఆదర్శ వివాహం చేసుకున్నారు. మెట్రిక్ విద్యార్థిగా నే ద లేడీ ఆఫ్ ది లేక్ అనే పెద్ద కవితను రచించారు. ఇంగ్లాండ్ లో ప్రముఖ కవులు, విమర్శకులతో కలిగిన పరిచయం ఈమెను గొప్ప కవియిత్రిగా రూపుదిద్దింది. వీరి కవితా సంపుటాలలో 'ద గోల్డెన్ త్రెషోల్డ్' 'ద బర్డ్ ఆఫ్ టైమ్', 'ద బ్రోకెన్ వింగ్' గొప్ప రచనలు. 1906 లవ్ రాజకీయాల్లోకి వచ్చి 1907 వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. 1925 లో కాన్పూర్ లో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో అధ్యక్ష పదవిని అధిరోహించారు. 1930 లో ఉప్పు సత్యాగ్రహం లో అరెస్టయి జైలు కెళ్ళారు. అలాగే 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో అరెస్ట్ అయ్యి జైలు శిక్ష అనుభవించారు. గాంధీ గారి అంతరంగిక బృందంలో ఒకరుగా కీలక నిర్ణయాలలో పాలుపంచుకున్నారు. స్వాతంత్ర్యానంతరం ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా బాధ్యత వహించారు. తొలి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా, తొలి మహిళా గవర్నర్ గా చరిత్రకెక్కిన కవయిత్రి సరోజిని నాయుడు 1949 మార్చి 2 న కన్నుమూశారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

## ఏ యూ తెలుగు విభాగంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వకళాపరిషత్ ,డా దుర్గా బాయ్ దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మార్చి 8 న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా తెలుగు విభాగ సమావేశ మందిరంలో మహిళా సాధికారత అవశ్యకత అనే అంశం పై వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించ బడ్డాయి.తెలుగు శాఖాధి పతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు హాజరయ్యారు.వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీ లేకపోతే సమాజమే లేదన్నారు.సమాజాభివృద్ధి జరగాలంటే మహిళా సాధికారతతోనే సాధ్యమన్నారు.నేటి స్త్రీలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ కొన్ని సందర్భాలలో వారిపట్ల ఉదాశీనత ప్రదర్శించటం,వారు తక్కువనే భావన ఇంకా కొన్ని సమూహాలలో ఉండటం చేత అనర్థాలు, మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని రూపుమాపవలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందన్నారు.ఈ వ్యాసరచన,వకృత్వ పోటీలకు ఆర్ట్స్ & కామర్స్ ,లా కళాశాలల నుండి ఎక్కువ సంఖ్యలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని డా దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం డైరెక్టర్ డా ఏ పల్లవి అన్నారు.ఈ పోటీలకు తెలుగు ఆచార్యులు డా ఏ ఈశ్వరమ్మ,డా బూసి వెంకటస్వామి,డా పెండ్యాల లావణ్య న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో పరిశోధక విద్యార్థులు ,స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** నిజం గెలవాలి యాత్రలో భాగంగా అచ్యుతాపురం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు, తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో ఘనంగా సత్కరించారు. అలాగే భువనేశ్వరుని కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి సుందరపు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సత్యనారాయణ సేవలు అందరికీ ఆదర్శనీయమని జాయింట్ జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి అభినందించారు. గురువారం కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ లో పర్యవేక్షకులుగా పనిచేస్తూ గురువారం పదవీ విరమణ చేస్తున్న బెల్లం సత్యనారాయణ అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సబ్బవరం వంటి క్లిష్టమైన మండలంలో పనిచేసి అందరి మన్ననలు అందుకున్నారని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసే సత్యనారాయణ రెవిన్యూ శాఖలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. రెవిన్యూ శాఖలో అందరి మన్ననలను పొందుతూ పని చేయడం ఎంతో గొప్ప విషయంగా అభివర్ణించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఏ. శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మిత్రుడైన సత్యనారాయణ1986 నవంబర్ నెలలో సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికై నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో టైపిస్టుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారని తరువాత సీనియర్ అసిస్టెంట్ తరువాత పదోన్నతులపై 2014లో తాసిల్దారుగా పదోన్నతి పొంది గొలుగొండలో పని చేశారు. తదనంతరం సబ్బవరం లో పనిచేస్తూ ఇటీవలే కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వచ్చారని చెప్పారు.

పదవీ విరమణ పొందిన సత్యనారాయణ ను జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ ఇతర అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో కే ఆర్ సి సి ఎస్ డి సి సుబ్బలక్ష్మి నర్సీపట్నం ఏఓ వి. ప్రకాష్ రావు, ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజులు చెల్లింపుకోసం విద్యాదీవెన కింద రూ.30.31 కోట్లు విడుదల



**విజయనగరం:** బీజిల్లాలోని వివిధ కళాశాలల్లో చదువుతున్న బి.సి., ఎస్.సి.,ఎస్.టి,ఇ.బి.సి., ముస్లిం, కాపు, క్రిస్టియన్ విద్యార్థులకు అక్టోబరు - డిశంబరు త్రైమాసికంకు సంబంధించి ఫీజుల చెల్లింపుకోసం జగనన్న విద్యాదీవెన పథకం కింద ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శుక్రవారం నిధులు విడుదల చేశారు. కృష్ణా జిల్లాలోని పామర్రులో జరిగిన కార్యక్రమంలో బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి ఫీజుల నిధులు జమ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్న విద్యాదీవెన కింద అయా విద్యార్థులు, వారి తల్లులకు ఫీజు మొత్తాలకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి, డిసిసిబి ఛైర్మన్ వేచలపు చినరామునాయుడు తదితరులు అందజేశారు.

జిల్లాలో మొత్తం 43,209 మంది కళాశాల విద్యార్థులు జగనన్న విద్యాదీవెన కింద లబ్ధిపొందుతున్నారని, వీరికి రూ.30,31,38,187(30.31 కోట్లు) జమ అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి యీ సందర్భంగా చెప్పారు. పిల్లల చదువుల కోసం వారి తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే పూర్తిగా వారి పూర్తి ఫీజులు చెల్లిస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వసతులు, సౌకర్యాలను వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా కృషిచేయాలన్నారు. జిల్లాలో 34,992 మంది బి.సి., 3,846 మంది ఎస్.సి, 2,535 మంది ఇ.బి.సి, 915 మంది కాపు, 611 ఎస్.టి., 266 ముస్లిం, 44 క్రిస్టియన్ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.

జిల్లా బి.సి.సంక్షేమ అధికారి కె.సందీప్, సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, గిరిజన సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మైనారిటీ సంక్షేమ అధికారి రుద్రపాటి శామ్యూల్ జాన్, సహాయ బి.సి.సంక్షేమ అధికారి యశోధన రావు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో భారీ అగ్నిప్రమాదం 44 మంది దుర్మరణం



బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో భారీ విషాదం చోటుచేసుకుంది. ఓ రెస్టారెంట్లో చోటుచేసుకున్న భారీ అగ్ని ప్రమాదంలో 44 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటనలో మరో 40 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.

ఏడంతస్తుల రెస్టారెంట్ భవనంలో మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు, స్థానికుల సాయంతో మంటలు ఆర్పారు. ప్రమాద సమయంలో రెస్టారెంట్లో ఉన్న 75 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు.

ఢాకాలోని 7 అంతస్తుల రెస్టారెంట్లో అగ్ని ప్రమాదం జరిగినట్లు మాకు సమాచారం అందింది. వెంటనే మేం ఇక్కడికి వచ్చాం. ఫైర్ సిబ్బంది వేగంగా మంటలు ఆర్పారు. వేసవి కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. అప్పటికే 44 మంది దుర్మరణం చెందారు. 75 మందిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగాం. 40 మంది గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించాం. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది." అని పోలీసులు తెలిపారు.

## మహాసేన రాజేషకు టికెట్ కేటాయింపుకు నిరసనగా బ్రాహ్మణ సంఘాలు టిడిపి ఆఫీస్ ముట్టడి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రానున్న ఎన్నికల్లో పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్ ను వివాదాస్పదుడైన మహాజన రాజేష్ కు కేటాయించడం పట్ల బ్రాహ్మణ సంఘాలు భగ్గుమన్నాయి . దీనికి నిరసనగా విశాఖ నగరంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసును పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు ముట్టడించారు, అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద భారీ సంఖ్యలో నిర్వహించిన ధర్నాలో బ్రాహ్మణ సంఘ నాయకులు విజయ్ సోమయాజుల, అయ్యలూరి నాగ శాస్త్రి, శివ గణేష్ శర్మ, అధికారుల అశోక్, వడ్డాది ఉదయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి, అన్ని విషయాలు పట్ల అవగాహన కలిగిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సంస్కారం లేని వ్యక్తి అయిన మహాసేన రాజేష్ కు గన్నవరం టికెట్ ను కేటాయించడం యావత్ బ్రాహ్మణ సమాజాన్ని అవమానించినట్లేనని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు గారికి బ్రాహ్మణుల పట్ల, హిందూ మతం పట్ల ఏమాత్రం గౌరవ మర్యాదలు ఉన్నాగాని, వెంటనే మహాసేన రాజేష్ కు కేటాయించిన టికెట్ రద్దుచేసి దళితుల్లో ఉన్న ఉత్తముడికి ఆ టికెట్టును కేటాయించాలని వారు కోరారు.తద్వారా రాజేష్ లాంటి వ్యక్తుల వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. ఈ విషయంలో చంద్రబాబు నాయుడు గారు మరొక్కసారి పునరాలోచించి నిర్ణయం తీసుకుంటే యావత్ బ్రాహ్మణ సమాజం వారికి అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ సందర్భంగా అనేక మంది రాజేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, రాజేష్ కు ఇచ్చిన టీడీపీ టికెట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల బందోబస్తు పర్యవేక్షించిన ఎంపీ మురళీకృష్ణ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (థియరీ) శుక్రవారం నుండి జరుగుతున్న వ్రాత పరీక్ష జరుగుతున్న సర్వేపల్లి జూనియర్ కాలేజ్, డాక్టర్ హేమ శేఖర్ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య ఉమెన్స్ జూనియర్ కాలేజ్, శ్రీ కన్య జూనియర్ కాలేజ్, నారాయణ జూనియర్ కాలేజ్ అనకాపల్లి పరీక్షా కేంద్రాలను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లు ను జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ పర్యవేక్షించారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భద్రతా పరమైన సూచనలను ఎస్పీ చేశారు.

## ఈ నెల5న శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామివారి తీర్థ మహోత్సవము



మాడుగుల, (విశాఖ సమాచారమ్): యమ్.కోటపాడు & యమ్.కె వల్లాపురం గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామివారి తీర్థ మహోత్సవ వేడుక ఈనెల 5 న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు వెల్లడించారు. ఈ మహోత్సవ గోడపత్రికను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తారువ గ్రామంలో ఆవిష్కరించారు. అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఎడ్ల బండ్ల పరుగు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ నిలవనుంది. అదేవిధంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు. యధావిధిగా మహోత్సవానికి విచ్చేసే భక్తులకు కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శానాపతి కొండలరావు, ఎం.కోటపాడు సర్పంచ్ గంగాధరరావు, ఎం.కె వల్లాపురం సర్పంచ్ కరణం రాము, అంబేద్కర్ కమిటీ ఆర్గనైజర్ కె.పి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటేందుకు చర్యలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తగరంపూడి పంచాయతీ పరిధిలో ఉన్న మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి కి ముఖ్యఅతిథిగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ గొర్లి సూరిబాబు హాజరయ్యారు. వివిధ అంశాలపై చర్చించి హాస్పిటల్ కావల్సిన సామాగ్రి ఇతర ఇతర సామాన్లు కొనుగోలుకు వివిధ అంశాలపై తీర్మానించారు. హాస్పిటల్లో మట్టి ఫిల్లింగ్ అలాగే మొక్కలు వెయ్యడం కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, డాక్టర్లు జి పావని, డి నీలిమ రాణి, వైస్ ఎంపీపీ అయితే ఆనందరాము, ఎంపీటీసీలు పన్నీరు కొండలరావు, జోగా నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలి



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిలో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించుటకు కృషి చేయాలని డిప్యూటీ డి ఈ ఓ పి.అప్పారావు అన్నారు.శుక్రవారం నాడు మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థుల అభ్యసనా స్థాయిని పరిశీలించి శ్రద్ధగా చదివి,మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.ఐ ఎఫ్ ఎ ట్యాబ్ ల వినియోగంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అనంతరం 6వ తరగతి విద్యార్థులులో సంసిద్ధతా సామర్థ్యాలను ప్రశ్నల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ ఏం ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున పదవ తరగతి విద్యార్థుల యాక్షన్ ప్లాన్ ను సక్రమంగా అమలు చేసి శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేసి, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఐ ఎఫ్ ఎ ట్యాబ్ ల వినియోగంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# దుర్గాలమ్మ జాతరకు ఘనంగా రాట ఉత్సవం





విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పూర్ణా మార్కెట్ లో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతర , రాబోయే మహాశివరాత్రి సందర్భంగా అమ్మవారి జాతర చాటింపు మహోత్సవ కార్యక్రమానికి ఈరోజు రాట ముహూర్తం సందర్భంగా మన విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు స్థానిక కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు గారు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి రాట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఎప్పటిలాగే ప్రతి శుక్రవారం జరిగే అన్నదాన సమారాధన కార్యక్రమానికి భక్తులకు విలురి భాస్కరరావు గారు ఆయన చేతుల మీదగా స్వయంగా తానే వడ్డించడం జరిగినది వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి చెందేలాగా అమ్మవారి చల్లని చూపు కరుణ కటాక్షం ఉండాలని చిత్తశుద్ధి తో పరిపాలన చేసే నాయకుడు విశాఖ దక్షిణ నియోజకవర్గం కి రావాలని దరిద్రం పోయేలా అమ్మవారు కరుణ చూపాలని కోరుకున్నారు కార్యక్రమంలో ఆలయ ఈవో శేఖర్ బాబు ధర్మకర్తలు మండలి చైర్మన్ నాయన మల్లి బాబు గారు ఆలయ ధర్మకర్తలు భక్తి మంగరాజు గారు యాల రమణమ్మ గారు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన గణ మన జాతీయ గీతం పోటీలువిజేతలకు బహుమతి ప్రదానం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్వర్యములో జి.వి.ఎం.సి. అనకాపల్లి జోన్ పరిధిలోని గొల్ల వీధి ప్రాథమిక పాఠశాలలో మన భారత దేశ జాతీయగీతం " రవీంద్రనాథ్ ఠాగుర్ జన గణ మన గీతాన్ని అంతర్జాతీయ యునెస్కో వారు ప్రపంచ ఉత్తమ జాతీయ గీతం గా గుర్తించిన శుభ సందర్భముగ పాఠశాల విద్యార్థులకు జనగణమన జాతీయ గీతం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముందుగా పూజ్య మహాత్మాగాంధీ చిత్రపటానికి అధ్యక్షులు బల్లా నాగభూషణము పూలమాల వేసి ఘననివాళి లర్పించారు.

అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు బల్లా నాగభూషణము చేతులమీదుగా ప్రశంసాపత్రాలు, వేమన శతకము పద్యాల పుస్తకం లను బహుమతులు అందజేశారు.ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు 24 మంది పాల్గొనగా వారిలో ముగ్గురు విజేతలుగా నిలిచారని వారిని నిర్వాహకులు,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.అలాగే పాఠశాల విద్యార్థులకు స్వీట్లుబిస్కట్ ప్యాకెట్లు నిర్వాహకులు పంచి పెట్టారు..ఈ కార్యక్రమము లో సిద్దార్థ సోషల్ సర్వీస్ & కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూషణము, ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణ మోహన్,కార్యవర్గ సభ్యులు బొడ్డు సోమరాజు,కొత్తూర్తి రామారావు, పాఠశాల హెడ్ మాస్టారు కె.సింహేశ్వరి,టీచర్ కె.వరలక్ష్మి పాఠశాల సిబ్బంది టి.కోమలి ఎ.పార్వతి విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# 2023 - 24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన విడుదల



పాడేరు, (విశాఖ సమాచారమ్): జగనన్న విద్యా దీవెన క్రింద జిల్లాలో రూ.12,457 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.6,15,12,533లు జమ అయ్యాయి. 2023 - 24 ఏడాది మొదటి విడత జగనన్న విద్యా దీవెన ఆర్థిక సహాయం అక్టోబర్ - డిసెంబర్, 2023 త్రైమాసికానికి 9,44,666 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ.708.68 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన రెడ్డి కృష్ణా జిల్లా, పామర్రులో బటన్ నొక్కి తల్లులు, విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో నేరుగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.

అందులో భాగంగా కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. సమస్యలను అధిగమించడానికి విద్య అవసరమన్నారు. డిగ్రీ తర్వాత సివిల్ సర్వీసెస్ కు ఉన్న పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన ప్రభుత్వం బిడ్డ పుట్టిన దగ్గర నుండి విదేశీ విద్య వరకు వివిధ పథకాలు అందజేయడం ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదు అన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 12,457 మంది విద్యార్థులకు ఖాతాల్లో రూ.6,15,12,533 కోట్లు నగదు సంబంధిత ఖాతాలకు జమ జరుగుతంది. జిల్లాలో 10,327 మంది ఎస్.టి విద్యార్థుల ఖాతాల్లో రూ.4,76,91,215/- లు, 339 మంది ఎస్.సి విద్యార్థుల ఖాతాల్లో రూ.2,29,25,94/- లు, బిసి సంక్షేమ శాఖ కింద 1,319 మంది బి.సి విద్యార్థుల ఖాతాల్లో రూ.82,26,499/- లు, 127 మంది ఇ.బి.సి విద్యార్థులకు రూ.11,39,425/-లు, 282 మంది కాపు విద్యార్థులకు రూ.16,78,981/-లు మైనారిటీ సంక్షేమ శాఖ కింద పది మంది క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు రూ.1,00,520/-లు, 53 మంది ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ.3,83,299/-లు కలిపి మొత్తం 12,457 మంది విద్యార్థులకు రూ. 6,15,12,533/-లు జమచేశారన్నారు.

**విద్యార్థులు స్పందన**

ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువగలుగుతున్నారు అంటే అది కేవలం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్యా పథకాలే కారణమన్నారు. జగనన్న విద్యా దీవెన పథకం తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఎంతగానో ఆదుకుంటుందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ జగనన్న విద్యా దీవెన నమూనా చెక్కును విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.

ఈ విద్యా దీవెన కార్యక్రమంలో ఎస్.టి. కమిషన్ సభ్యులు లిల్లీ సురేష్, రామలక్ష్మి, ఎంపిపి ఎస్. రత్నకుమారి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని శు క్రవారం నాడు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, భవన నిర్మాణ సంఘం నాయకులు ఎస్.రాంబాబు, చందక రామకృష్ణలు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన ఐదేళ్ల కాలంలో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నుండి తమకు రావలసిన నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో, రాష్ట్రంలో లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధి కోసం, పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డు నిధులను, వాళ్ల సొంత ప్రయోజనాల కోసం, ప్రభుత్వాలు వాడుకుంటున్నాయి తప్ప, నిర్మాణ కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో భవన నిర్మాణ కార్మికులకు పెళ్లిళ్లు చేస్తే, 50,000 నుండి లక్ష రూపాయలు వచ్చేవని, మొదటి కాన్పు, రెండవ కాన్పుకు, 20 వేల రూపాయల ఆర్థిక సహాయం వచ్చేదని, నిర్మాణ కార్మికులు పిల్లలకు స్కాలర్షిప్స్ అందించే వారిని, పని ప్రాంతాల్లో ప్రమాదం జరిగితే, రెండు లక్షల నుండి 5 లక్షలు ఎక్స్ గ్రేషియో ఇచ్చేవారని, అలాంటిది ఇప్పుడు ఈ ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మా కోసం ప్రభుత్వం ఆలోచిస్తే,ప్రభుత్వం కోసం రానున్న ఎన్నికల్లో ఆలోచిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యం.యస్.యం.ఈ సర్వే అండ్ సపోర్ట్ పోస్టరును విడుదల చేసిన జేసీ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎం.ఎస్.ఎం.ఈ సర్వే అండ్ సపోర్ట్ పోస్టరును జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం తన ఛాంబరులో విడుదల చేశారు. ఈ సర్వే కోసం మొబైల్ యాప్ ను రూపొందించడం జరిగిందని జేసీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీలు ఈ సర్వేను మార్చి 1 నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని చెప్పారు. ఎం.పి.డీ.ఓలు, మున్సిపల్ కమిషనర్లు మరియు అడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ల ద్వారా ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందని జేసీ వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సిహెచ్.గణపతి, డిఎల్డిఓ ఆర్.పూర్ణిమాదేవి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.90 కోట్లతో తాగునీటి పైపులుకు మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శు క్రవారం ఆమె 64వ వార్డు పరిధిలోని దార వీధి నుండి గంగవరం వరకు సుమారు రూ.2.90 కోట్ల వ్యయంతో తాగునీటి పైపులైన్ల నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరాన్ని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగా 64 వ వార్డులో ప్రజలకు తాగునీరు అందించేందుకు హెచ్.డి.పి.ఈ వాటర్ సప్లై పైపులైన్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అలాగే 64 వార్డుకు సంబంధించి ఇప్పటికే వార్డులో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసామని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని గాజువాక ప్రాంత అభివృద్ధికి సంక్షేమానికి వైయస్సార్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో పాటు వార్డు కార్పొరేటర్ బయోడేటా దల్లి గోవిందరావు, వైఎస్ఆర్సిపి వార్డు ఇన్చార్జి దల్లి శ్రీనివాసరెడ్డి, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు లాప్ టాప్‌లు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ



పాడేరు, (విశాఖ సమాచారమ్): జాయింట్ కలక్టరు కుమారి భావన వశిష్ట మరియు అభిషేక్, పోజక్ట్ ఆఫీసర్, ఐటిడిఎ, పాడేరు వారి చేతుల మీదుగా తేది. 01-03-2024 న స్పందన కార్యక్రమము లో అల్లూరి సీతారామరాజు జిల్లా లో గల 4 గురు దివ్యాంగ విద్యార్థులకు లాప్ టాప్ లు పంపిణి చేసియున్నారు. ఇంకా 16 లాప్ టాప్ లు అందుబాటులో ఉన్నాయి. డిప్లొమా, డిగ్రీ, పి.జి., ఇంజనీరింగు మరియు పొఫెషనల్ కోర్సులు చదువుచున్న దివ్యాంగ విద్యార్డులు (శారీరక,అంధ, బధిర మరియు మానసిక ) లాప్ టాప్ ల కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చు అని మాధవి, సహాయ సంచాలకులు/ జిల్లా మేనేజరు, విభిన్నప్రతిభావంతులు, మరియు వయోవృద్దుల సహాయ సంస్థ , అల్లూరి సీతారామ రాజు జిల్లా వారు తెలిపియున్నారు. అభ్యర్డులు ఈ దిగువ తెలిపిన ధృవ పత్రములతో దరఖాస్తు చేసుకొన్న యెడల విద్యార్డులకు అర్హత మేరకు లాప్ టాప్ లు మంజూరు చేయబడునని తెలుపుచూ, మరిన్ని వివరముల కొరకు ఫోన్ నెం. 9441568462ను సంప్రదించవలసినదిగా తెలిచేయడమైనది. ఎ) లబ్ధిదారుల పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్. బి) లబ్ధిదారుల ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలు. సి) లబ్ధిదారుల తెల్ల రేషన్ కార్డు. డి) సదరం సర్టిఫికేట్. ఇ) కళాశాల బోనఫైడ్ సర్టిఫికేట్ సహాయసంచాలకులు/ జిల్లా మేనేజర్, విభిన్న ప్రతిభావంతులు, Let's వయోవృద్ధుల సహాయ సంస్థ, అల్లూరి సీతారామ రాజు జిల్లా. వారిని సంప్రదించాలి అని తెలిపారు.

# ఆపదలో ఉన్నవారిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించదు



**కె.కోటపాడు, (విశాఖ సమాచారమ్):** అపదలో ఉన్నవారిని ప్రభుత్వం ఎన్నడూ విస్మరించిందని, పేదవాడి తాలుఖు కష్టం కంట పడితే తక్షణమే స్పందించే ప్రభుత్వం తమదని సియం జగన్ మంచి ఆలోచనకు నిదర్శనమని డిప్యూటీ సియం బూడి ముత్యాల నాయుడు తెలిపారు. మండలంలోని పింద్రంగి గ్రామానికి చెందిన లెక్కల అప్పల రమణ ప్రమాదవశాత్తు గతంలో తన కుడి చేతిని కోల్పోయాడు. 10 రోజుల క్రితం పింద్రంగి గ్రామంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవాలలో పాల్గొన్న అనంతరం అప్పల రమణ మంత్రికి తారసపడి తన సమస్యను వివరించారు. మంత్రి వెంటనే స్పందించి వివరాలను స్వయంగా సేకరించి సియం సహాయనిధికి దరఖాస్తు చేయగా 3లక్షల రూపాయల సియం సహాయ నిధి ద్వారా మంజూరు అయ్యాయి. సదరు చెక్కు ను స్వయంగా పింద్రంగి గ్రామంలో మంత్రి చేరుకొని అప్పల రమణకు అందజేశారు.

**కె.కోటపాడులో 2 లక్షల సియం సహాయ నిధి అంజేత**

కె.కోటపాడు గ్రామనికి చెందిన వెర్ని మజ్జి గౌరీ ప్రమాదవ శాత్తు తన కాలిని పోగొట్టుకున్నారు. కాగా మంత్రి గతంలో గడప గడపకు మన పర్యటన కార్యక్రమంలో భాగంగా కోటపాడు లో పర్యటించగా గౌరీ తన పరిస్థితిని మంత్రికి వెళ్లబుచ్చుకున్నారు. స్పందించిన మంత్రి సియం సహాయ నిధికి దరఖాస్తు చేయించి 2 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. వారి వద్దకు వెళ్లి చెక్‌ను డిప్యూటీ సియం స్వయంగా అందజేశారు.తమ కుటుంబాలలో ఆర్థిక సహాయం ద్వారా తిరిగి వెలుగులు నింపిన ప్రభుత్వం పట్ల, డిప్యూటీ సియం ముత్యాల నాయుడు దయహృదయం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు. అయన వెంట జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, స్థానిక నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

# 39,773 మందికి రూ.26.54 కోట్ల విద్యా దీవెన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 39,773 మంది విద్యార్థులకు రూ.26 కోట్ల, 54 లక్షల 2 వేల727ల విద్యాదీవెన వారి తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన విద్యాదీవెన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్.సి. ఎస్.టి. మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేస్తున్నదని తెలపారు. ఈ సంవత్సరం విద్యాదీవెన క్రింద వారి తల్లుల ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నట్ల 35,923 మంది బి.సి. విద్యార్థులకు రూ.24కోట్ల 13 లక్షల 57వేల 291లుకుగాను 31.589 మంది వె.త.ల వారికి రూ 21 కోట్ల 21లక్షల 65వేల 270లు, 1.372 మంది ఈబిసివారికి రూ.1కోటి 08 లక్షల 55 వేల 695లు, కాపు విద్యార్థులకు 2.962 మంది కి 1కోటి 83 లక్షల 36 వేల 326లు జమ చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డు కులాల 3,078 మందికి రూ.1కోటి 96 లక్షల 12 వేల 645లు, షెడ్యూల్డు తెగల విద్యార్థులు537 మందికి రూ.27 లక్షల 39 వేల 154లు, 235 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.16 లక్షల 93వేల 768లు జమ చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చెట్కర్ పర్సన్ బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిల్లలకు అన్నలా కుటుంబానికి పెద్ద కొడుకులా అన్నివిధాలా ఆదుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులకు విద్యాదీవెన పథకం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. మీరందరూ పెద్ద చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరడమే జగనన్నకు చెప్పే కృతజ్ఞత అని అన్నారు. అంతకు ముందు కృష్ణా జిల్లా పామర్రు నుండి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ చూశారు. అనం తరం విద్యాదీవెన చెక్కును కలెక్టర్ అందజేశారు. ఈ కార్య క్రమంలో బి.సి. సం క్షేమ శాఖ డి.డి. కె.రాజేశ్వరి, ఎస్.సి. సం క్షేమ శాఖ డి.డి. అజయ్ బాబు, ఎ.టి. డబ్ల్యు.ఓ. నాగశిరీష , విద్యార్థినీ విద్యా ర్థులు వారి తల్లులు తదతరులు పాల్గొన్నారు.

# బిందు సేద్యం పై రైతులకు అవగాహనా కలిగించాలి



విజయనగరం: వరి పంట తప్ప మిగిలిన అన్ని పంటలను బిందు సేద్యం ద్వారా సాగు చేయవచ్చని , రైతులకు ఈ విషయం పై అవగాహన కలిగించి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా విస్తీర్ణం పెంచాలని సంయుక్త కలెక్టర్ కే.కార్తీక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా హాజరైన జే. సి మాట్లాడుతూ బిందు సేద్యం క్రింద 5 ఎకరాల లోపు వ్యవసాయం ఉన్న రైతులకు 90 శాతం వరకు , 5 ఎకరాల పై బడి ఉన్న వారికీ 50 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఈ క్రాప్ నమోదు, ఈ కే వై సి శత శాతం పూర్తి చేయాలనీ సూచించారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వెంకటేశ్వ రావు మాట్లాడుతూ ధాన్యం దిగుబడి ని పెంచడానికి సైంటిస్ట్ ల సహకారం రైతులకు తో అవగాహన కలిగించాలని తెలిపారు. జే.సి స్పందిస్తూ ఆర్.బి.కే స్థాయి లో పొలంబడి నిర్వహించి రైతులకు శిక్షణలు ఇవ్వాలని సూచించారు. మట్టి నమూనాల పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, పోషకాల లోపాలను రైతులకు తెలియజేయడం లేదని, డి ఏ ఏ బి చైర్మన్ వ్యక్తం చేయగా జిల్లా వ్యవసాయ అధికారి తారక రామా రావు స్పందిస్తూ ప్రస్తుతం నిధులు లేనందులు మట్టి నమూనాల విశ్లేషణ చేయడం లేదని, అయితే నమూనాలను సిద్ధంగా ఉంచామని, నిధులు విడుదల కాగానే పరీక్షలు చేసి రైతులకు తెలియజేయడం జరుగుతుందని వివరించారు.

సమావేశం లో డి సి సి బి చైర్మన్ వి. చిన్న రామునాయుడు, డి ఏ ఏ బి సభ్యులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరైనారు.

# అనకాపల్లిలో ఈ నెల 7న సీఎం జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహిళా సాధికారతయే లక్ష్యంగావైసీపీ ప్రభుత్వం పని చేస్తోందని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి పేర్కొన్నారు. స్థానిక వివేకానంద నగర్ లో ఉన్న వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ హాల్లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 7న అనకాపల్లికి విచ్చేస్తున్నారని తెలిపారు. అనకాపల్లి మండలం పిసినికాడలో ఉన్న సువిశాల ప్రాంగణంలో భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు సాగుతున్నాయి అన్నారు. ఈ సభ కోసం ఇప్పటికే పిసినికాడ ప్రాంతంలో ఏర్పాట్లు శరవేగంతో జరుగుతున్నాయని తెలిపారు. సభలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత బటన్ నొక్కి ప్రారంభిస్తారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఆదర్శవంతమైన పాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అన్నారు. మహిళా సంక్షేమానికి ఆయన ఎంతగానో పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కాగా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రినీ చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ప్రస్తుతం ఉన్న ప్రజా సంక్షేమ పథకాలు భవిష్యత్తులో మరింతగా ప్రజలకు చేరాలంటే వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. కాగా ఈ నెల 7న జరుగు ముఖ్యమంత్రి జగన్ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ప్రజలను ఆయన కోరారు.

## అధైర్య పడవద్దు మేమున్నాం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** అధైర్య పడవద్దు మేము ఉన్నామంటూ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చోడవరం మండలం గాంధీగ్రామంలో వైఎస్ఆర్సిపి గృహ సారధి శిలపరశెట్టి అచ్చం నాయుడు కుటుంబానికి భరోసా ఇచ్చారు. అయన ఇటీవల అకాల మరణం చెందారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గురువారం సాయంత్రం పరామర్శించి మీ కుటుంబానికి అండగా పార్టీ ఉంటుందనీ కలత చెందవద్దని చెప్పారు.

# అవంతి చేతులు మీదుగా సీయం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవియంసి 8వ వార్డు బింద్రా నగర్ లో (7సం) వయసు గల యస్.జస్విత కి ఆపరేషన్ వైద్య ఖర్చులు నిమిత్తం మంజూరైన సియం రిలీఫ్ ఫండ్ చెక్కుని మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు బాధిత అమ్మాయికి శుక్ర వారం అందజేశారు.జస్విత పుట్టుకతో మూగ మరియు వినికిడి సమస్య తో బాధపడతూ హాస్పిటల్ చుట్టూ తిరుగతండటంతో వైద్యం కోసం అప్పులు చేసి చాలా ఖర్చు పెట్టారు.ఆపరేషన్ చేయడం భారంగా మారడంతో సాయం కోసం ముత్తంశెట్టి శ్రీనివాసరావు ని ఆశ్రయించారు.ఈ మేరకు ఆయన ఈ విషయాన్ని సియం జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళగా సియం సహాయ నిది నుంచి రూ 5 లక్షల సాయాన్ని అందజేసారు.ఈ మేరకు వైజాగ్ లో ఉన్న ఆయన క్యాంప్ కార్యాలయంలో జస్విత కు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చెక్కును అందజేసారు.

# సామర్థ్యాలను నిరంతరం వృద్ధి చేసుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులు తమ సామర్థ్యాలను నిరంతరం వృద్ధి చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహించిన యాత్రిక 2 కె 24 సదస్సుని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మార్కులు అవసరమని..అవే ప్రధానం కాదన్నారు. నైపుణ్యాలను సరిచూసుకోవడం, వాటిని నిరంతరం మెరుగుపరచుకోవడం ఎంతో అవసరమన్నారు. ఏఐ, బ్లాక్‌చైన్, ఎంఐ, ఐఓటి, ఇండస్ట్రీ 4.0 వంటి సాంకేతికతలను అన్ని శాస్త్రాలతో మిళితం చేస్తూ ఉపయుక్తంగా నిలుపుకోవాలని సూచించారు. శాస్త్ర అంశాలను నేర్చుకోవడంతో పాటు వాటిని నిత్యజీవితంలో అణ్వయించడం ఎంతో అవసరమన్నారు. నూతనంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్రాలను, సాంకేతికతను యువతకు అలవాటు చేస్తూ వారిని భవిష్యత్తుకు సిద్ధం చేయాలన్నారు. ఎడ్‌ఎక్స్‌తో ఏపి ప్రభుత్వం చేసుకున్న ఎంఓయూలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ కళాశాలలో వసతులను సద్వినియోగం చేసుకుంటూ పూర్తి సామర్థ్యాలతో పనిచేయాలన్నారు. మంచి మేధస్సు కలిగిన వ్యక్తికి దయకలిగిన హృదయం తోడవ్వాలన్నారు. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె భట్టి మాట్లాడుతూ 5 వేల పుస్తకాలతో గ్రంథాలయం, డిజిటల్ స్మార్ట్ బోర్డులు, అధునాతన వసతులతో ప్రయోగశాలలు, 92 శాతం మందికి ఉద్యోగాలు లభించాయన్నారు. తమ విద్యార్థులు 5 గురికి జాతీయ స్థాయిలో స్కాలర్‌షిప్‌లు లభించాయన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతులు పి.ప్రజ్ఞ, జి.శిరీష, ఎస్.అరుణ, స్టూడెంట్ కన్వీనర్ వెన్నెల తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?


మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# జిల్లాలో రూ.34.73 కోట్లు విద్యాదీవెన నిధులు విద్యార్థుల ఖాతాల్లో జమ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జగనన్న విద్యా దీవెన క్రింద రూ.34.73 కోట్ల నిధులను 44,177 మంది విద్యార్థులు,తల్లుల ఉమ్మడి ఖాతాల్లో జమచేసినట్లు సంయుక్త కలెక్టర్ కె.మయూర్ అశోక్ పేర్కొన్నారు. పేద విద్యార్థుల పెద్ద చదువులకై పూర్తి ఫీజు రీ ఎంబర్స్మెంట్ క్రింద 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు గల త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పామర్రు నుంచి ప్రారంభించగా, జిల్లాలో కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుంచి జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 44,177 మంది విద్యార్థులు, తల్లుల ఉమ్మడి ఖాతాల్లో రూ.34,72,64,615/-లు జగనన్న విద్యా దీవెన నిధులు జమ అయినట్లు తెలిపారు. ఇందులో బి.సి.కార్పొరేషన్ ద్వారా 38,017 మంది బి.సి.,ఈబిసి,కాపు విద్యార్థులకు గాను రూ.29,87,42,161/-లు, ఎస్.సి సంక్షేమ శాఖ ద్వారా 1,512 మంది క్రిస్టియన్, ముస్లిం, మైనారిటీ విద్యార్థులకు రూ.1,23,30,284/- లను జాయింట్ ఖాతాల్లో జమచేసినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. అనంతరం జగనన్న విద్యాదీవెన నిధుల నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర యాత సంక్షేమ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పిల్లి సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామారావు , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, ఇతర అధికారులు, పలు కళాశాలల విద్యార్థులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ప్రథమ కర్తవ్యం

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిధిలో వార్డుల అభివృద్ధి, మౌళిక వసతుల కల్పనే ప్రధాన కర్తవ్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 6వ జోన్ గాజువాకలోని 70, 72, 73 వార్డుల పరిధిలో పలు అభివృద్ధి పనులకు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, అయా కార్పొరేటర్లు తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో జివిఎంసి పరిధిలో ప్రతి వార్డులో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా గాజువాక పారిశ్రామిక ప్రాంతం అయినందున ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉందని, అందుకు గాజువాక ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. 70వ వార్డులోని శ్రీనివాసనగర్, సత్తివానిపాలెం బరియల్ గ్రౌండ్ లో సుమారు రూ.39.45 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టులు, ఎస్.డబ్ల్యు డ్రెన్ నిర్మాణానికి, 72వ వార్డులోని మెహరా వీధి, చైతన్య నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.38.57 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్టుల కు, 73వ వార్డులో సింహగిరి కొలనీ, భూపతిరాజునగర్, సనతనగర్, తదితర ప్రాంతం లో సుమారు రూ.129.38 లక్షల వ్యయం తో సిసి రోడ్లు, కాలువలు, కల్వర్డులు, ఆర్.సి.సి డ్రెన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు.

అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ గాజువాక అభివృద్ధికి ఇక్కడ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వ సారధ్యంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గాజువాక అభివృద్ధి కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ ప్రాంత అభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో పాటు కార్పొరేటర్లు, స్టాలిన్, గాజువాక వై.ఎస్.ఆర్.సి.పి సమన్వయకర్త ఉరుకుటి చందు, ఇతర వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహావిశాఖ నగర పాలక సంస్థ జోన్ -4 , నోవాటల్ సమీపంలో శుక్రవారం సముద్రంలో దిగి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించి ప్రాణాలు కాపాడడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

విశాఖపట్నం రాయవరం కు చెందిన 32 సంవత్సరాలు గల బాదంపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి అప్పుల బాధలు తాళలేక మద్యం తాగి నోవోటల్ ఎదురుగా సముద్రంలో దిగి శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆత్మహత్యకు యత్నించడం జరిగిందని, బీచ్ నందు నిరంతరం నిఘాలో ఉన్న జీవీఎంసీ లైఫ్ గార్డులు టీ.పోలిరాజు, టీ . కళ్యాణ్, కేపీసీ. వాసు లు సముద్రంలోకి వెళ్లి ఆ వ్యక్తిని రక్షించి ప్రాణాలను కాపాడడం జరిగిందని , అనంతరం ఆ వ్యక్తిని మందలించి సంబంధిత పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

విశాఖ నగర సుందర సముద్రతీరంలో విహరించేందుకు విహారయాత్రికులు, తీర్థయాత్రికులు నిత్యం విశాఖ నగరానికి విచ్చేయడం జరుగుచున్నందున, ఆటవిడుపుగా , ప్రమాదవశాత్తుగా సముద్రంలో కి వెళ్ళి ప్రాణాలు కోల్పోతున్న వారిని రక్షించేందుకు జీవీఎంసీ 42 మంది లైఫ్ గార్డులను ఇప్పటికే నియమించడం జరిగిందని, వారు నిరంతరం యారాడ ,అప్పికొండ, కోస్టల్ బ్యాటరీ నుండి భీమిలి బీచ్ ల వరకు నిఘాలో ఉంటూ సముద్రంలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. విశాఖ నగర బీచ్ లలో విహరిస్తున్న వారు బీచ్ అందాలను చూస్తూ ఆహ్లాదంతో ఆనందంగా గడపాలని, సముద్రంలో దిగి ప్రమాదాలకు గురి కావద్దని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీ నే గేలిపిస్తాం

## మక్కా మసీదు అధ్యక్షుడు షేక్ మున్నీర్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో ఎంపిగా పోటీ చేయడానికి ముస్లింలు కూడా అర్హులేనని, కనీసం ప్రధాన రాజకీయ పార్టీలు ఒక అసెంబ్లీ నియోజకవర్గాన్ని అయినా ముస్లింలకు కేటాయించాలని మక్కా మసీదు అధ్యక్షుడు షేక్ మున్నీర్ కోరారు. ఈ మేరకు జగదాంబ కూడలి వద్ద గల మక్కా మసీదు ఎదుట జుమా నమాజ్ అనంతరం మున్నీర్ ఆధ్వర్యంలో ముస్లింలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా షేక్ మున్నీర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర లో 34 అసెంబ్లీ స్థానాలు వున్నాయని, జిల్లా జనాభాలో ముస్లింలు రెండో స్థానంలో వున్నా సరే చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం లేదని విచారం వ్యక్తం చేశారు.

ముస్లింల సమస్యల పరిష్కారం కోసం చట్ట సభల్లో ప్రాతినిధ్యం కావాలి అని కోరారు.

విశాఖ జిల్లా బాగా అభివృద్ధి చెందింది. జిల్లాలో మూడు లక్షల 50 వేల ముస్లిం జనాభా వుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లింలకు టికెట్ ఇచ్చే పార్టీ నీ గెలిపిస్తాం అని పేర్కొన్నారు.

దక్షిణ నియోజక వర్గంలో 25 వేల ముస్లిం ఓటర్లు వున్నారు అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు టికెట్ ఇవ్వాలని కోరారు.

నగరంలో 120 మసీదులు వున్నాయి అని గుర్తు చేశారు. మక్కా మసీదు జాయింట్ సెక్రటరీ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింల సమస్యల పరిష్కారం కోసం వచ్చే ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ముస్లింలకు ఎం ఎల్ ఎ టిక్కెట్ కేటాయించాలని కోరారు.


వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో



భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు గారికి
భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" ప్రకటించిన శుభసందర్భంగా ఆయన గురించి

నాలుగు మంచి మాటలు

కార్యక్రమం నిర్వహించబడును

సమయం : తేదీ 03-03-2024 ఆదివారం ఉదయం 11గం॥ లకు
వేదిక : దర్శిని హాల్, హోటల్ దసపల్లా, సూర్యాబాగ్, విశాఖపట్నం

ముఖ్య అతిథులు

శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు — పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ — పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ — మాజీ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ కొణతాల రామకృష్ణ — మాజీ మంత్రివర్యులు
శ్రీ జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు — డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది (సుప్రీంకోర్ట్)
శ్రీ గిడుగు రుద్రరాజు — మాజీ శాసనమండలి సభ్యులు
ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు — కులపతి, సెంచూరియన్ విశ్వవిద్యాలయం
శ్రీ ఎన్.వి. సుభాష్ — పి.వి. నరసింహారావు గారి మనుమడు
శ్రీ సీతంరాజు సుధాకర్ — మాజీ చైర్మెన్, ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్
శ్రీ కె.వి. రామమూర్తి — ప్రముఖ సీనియర్ న్యాయవాది
ఆచార్య ఎ. ప్రసన్న కుమార్ — విశ్రాంత రెక్టార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం
శ్రీ టి.ఎస్.ఆర్. ప్రసాద్ — విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
ఆచార్య డా॥ ఐ. వాణి — డిప్యూటి సూపరింటెండ్, కె.జి.హెచ్
శ్రీ ద్రోణంరాజు శ్రీవాత్సవ — ప్రముఖ రాజకీయ నాయకులు


అందరూ ఆహ్వానితులే

పి.వి. నారాయణ
కన్వీనర్
8885079999

కార్యక్రమం అనంతరం విందు







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676